# హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలి

- నియమించిన బృందాలు నిబద్ధతతో పనిచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 2, మే 2024 | 16 పేజీలు


# కదం తొక్కిన కార్మిక లోకం



- శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక
- హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక
- పని గంటల కోసం రక్తం చిందించిన కార్మికులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంబరాన్నంటిన మేడే సంబరాలు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే. హక్కుల సాధనకు పోరాడిన కార్మికుల విజయ గీతిక. 8 గంటల పని కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు. కార్మికుల చట్టాల అమలకు నిరంతరము పోరు సాగించారు. ఐక్యంగా ఉద్యమాలను నడిపారు. పోరాడితే పోయేదేమి బానిస సంకెళ్లు తప్ప అంటూ ముందుకు సాగారు. కార్ల్ మార్క్స్ వంటి రాజనీతి తత్వవేత్తల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు కార్మిక లోకం. 1884 అక్టోబర్ 7న చికాగోలో నిర్వహించిన సదస్సు సంఘటిత వాణిజ్య వ్యాపార సంస్థల కార్మిక సంఘాల సమాఖ్య 8 గంటల పని దినం కోసం నడుం బిగించింది. కార్మికులను ఐక్యం చేసింది. 1886 మే ఒకటి నుంచి అమలు చేయాలని అల్టిమే టం ఇచ్చింది. లండన్, ప్యారిస్ వంటి యూరోపియన్ నగరాలు 8 గంటల పని దినం కోసం నినందించాయి. సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 1న మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నారు.

వివరాలు 2వ పేజీలో...

# ఎండల జోరు.. నేతల బేజారు



- సామాజిక మాధ్యమాలే వేదికగా ప్రచారం
- ఉక్కపోతకు తట్టుకోలేక జనం విలవిల
- ప్రచారానికి, కార్నర్ మీటింగ్‌లకు అరకొరగానే జనం
- పక్షం రోజులు గడిస్తే సరి విజయావకాశాలపైనే ప్రత్యేక దృష్టి





- మార్నింగ్ వాక్‌లు
- సాయంత్రం కార్నర్ మీటింగ్‌లకు సై
- భానుడి భగభగకు ఏసీ ఫంక్షన్ హాల్‌లో సమావేశాలు

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** గడిచిన నాలుగు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు డిగ్రీల వరకు నమోదవుతూ ఎండలు జోరుగా దంచికొడుతూ ఉన్నాయి. ఇదే సమయంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో నేతలు బేజారవుతున్నారు. ఎందుకు ఉదయం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు మార్నింగ్ వాక్‌లు, 8 గంటల నుంచి 11 గంటల వరకు ర్యాలీలతో సరిపెట్టుకుంటున్నారు. ఇంకా మధ్యాహ్నమంతా వీలైతే ఏసీ హాల్లో పార్టీ శ్రేణులతో భేటీ అవ్వడం లేదంటే సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారపర్వం వేగం పెంచడం చేస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆయా పార్టీల ముఖ్యమైన నేతల రాకతో ర్యాలీలు, లేదంటే ఇంటింటి ప్రచారం, అక్కడే కార్నర్ మీటింగ్‌లతో సరిపెట్టుకుంటున్నారు. 2వ పేజీలో...



16లో...

# ఈవీఎం యంత్రాల పని తీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే

## యాదగిరీశుని సేవలో నేవి ఫ్లాగ్ కమాండర్, స్టేషన్ కమాండర్

16లో...



# కదం తొక్కిన కార్మిక లోకం



మొదటి పేజీ తరువాయి

భారతదేశంలో 1923 మే 1న మొదటిసారిగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మే డే సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎన్నికల ప్రవర్తన నియమావళి నేపథ్యంలో పెద్దగా ర్యాలీలు తీయలేదు. జెండాలను ఆవిష్కరించారు. చిన్నపాటి సమావేశాలను ఏర్పాటు చేసుకొని ఐక్యంగా సమస్యలను సాధించుకోవాలన్నారు. సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసి, ఆటో, పెయింటింగ్, ఎలక్ట్రికల్, లారీ వర్కర్స్, భవన నిర్మాణ కార్మిక సంఘం, తదితర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. జెండాలను ఆవిష్కరించారు. కోదాడ, హుజుర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ, భువనగిరి, ఆలేరు, నాగార్జునసాగర్ తదితర నియోజకవర్గాలలో ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నేటి సమాజంలో కార్మికులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిది. ఉదయించే సూర్యుడు లాగా ప్రజల కోసం శక్తిని ధారపోస్తూ తమ వంతు పాత్రను నిర్వర్తిస్తున్నారు. చికాగో ఘటన స్ఫూర్తితో ఐక్యంగా ముందుకెళ్తూ సమస్యల సాధనలో తమదైన ముద్రను నిలుపుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్మికులు ఇప్పటికీ సమస్యల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎనిమిది గంటల పని కోసం రక్తం చిందించిన కార్మికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,31,566 మంది, నల్లగొండ జిల్లాలో 1,47,203 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 58,587 మంది కార్మికులు ఉన్నారు. వీరంతా వివిధ రంగాలలో పనిచేస్తూ విలువైన సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా మఠంపల్లి, మేళ్లచెరువు, దామరచర్ల మండలాల్లో ఎక్కువగా సిమెంట్ ఫ్యాక్టరీలో ఉండటంతో అధిక సంఖ్యలో కార్మికులు పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా బీహార్, ఒరిస్సా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వలస వచ్చి పరిశ్రమల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కార్మికులు లేకపోతే ఏ రంగం కూడా ముందుకు సాగదని, అభివృద్ధి చెందదని ఆయా సంఘాల నాయకులు మేడే ఉత్సవాల సందర్భంగా గుర్తు చేశారు. సిమెంటు పరిశ్రమల్లో సిమెంట్ ఉత్పత్తి కావాలన్నా, భవనాలను నిర్మించాలన్నా, లారీలు, ఆటోలను, తదితర వాహనాలను నడపాలన్న కార్మికులు లేకుండా ఆయా రంగాలు ముందుకు సాగవని వారి శ్రమను గుర్తించి పనికి తగిన వేతనము ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల లోకం కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాలకులు కార్మికుల చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని, సమగ్ర కార్మిక చట్టాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయకుండా చూడాలన్నారు. కార్మికులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవన ప్రమాణ స్థాయి కనుగుణంగా వేతనాలను పెంచితే కార్మికులు సంతోషంగా జీవనం సాగిస్తారన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఏపూరు బస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి జెండాను ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి ఆవిష్కరించారు. కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. అదేవిదంగా నియోజకవర్గాల్లో సిఐటియు, ఐఎన్‌టియుసి, ఏఐటీయూసీ తదితర సంఘాల నాయకులు జెండా ఆవిష్కరనలో పాల్గొని ప్రసంగించి కార్మికులకు దిశా నిర్దేశం చేశారు.





## భువనగిరి కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు





**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో బుధవారం అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికులకు న్యామూర్తి కార్మిక సంక్షేమ పట్టాలు, కార్మికులకుగల చట్టపరమైన సంక్షేమ పథకాలు, న్యాయ సహాయం అర్హతలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాధ్, డిప్యూటీ న్యాయ సహాయ న్యాయవాది జి.శంకర్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, సహాయ ప్రభుత్వ న్యాయవాది బి.కేశవ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటా - మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**హుజూర్‌నగర్‌రూరల్ మే 1 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటానని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు కట్ట సతీష్ తండ్రి కట్టా వెంకటేశ్వరరావు, అదేవిధంగా గ్రామ మాజీ వార్డు సభ్యులు తూళ్లూరి సైదులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పార్లమెంట్ ఎని ్నకల సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, బెల్లంకొండ అమర్, జక్కుల నాగేశ్వరరావు, మారిపెద్ది శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్‌నబి, పత్తిపాటి నాగరాజు, గుజ్జు ల అంజిరెడ్డి, మాశెట్టి శ్రీహరి, దొడ్డా నరసింహారావు, పచి ్చపాల ఉపేందర్, కట్ట శ్రీనివాస్, పాపారావు, నర్సయ ్య, నర్సిరెడ్డి, గోపి, వెంకటరెడ్డి, వీరయ్య, గోపాల్ తదితరులున్నారు.

# ఎండల జోరు.. నేతల బేజారు.

మొదటి పేజీ తరువాయి

దంచి కొడుతున్న ఎండలతో జనం ఒక్క బోతను తట్టుకోలేక విలవిలాడుతుంటే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు పిలిచే ప్రచారానికి ముఖం చూపించి కొద్దిసేపటికి మాయమవుతున్నారు. ఏదేమైనా పక్షం రోజులు గడిస్తే సరి ఈలోగా సాధించడం గమనార్థం. గురువారం నంచే ఎండల తీవ్రత మరింత పెరిగి వడగాడుపులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. దీంతో అల్లాడుతున్న జనం ఫ్యాన్లు కూలర్ల కింద కూర్చొని ఉక్కపోత నుంచి ఉపశమనం లభించడం లేదు. ఉదయం 11 గంటల నుంచి వడగాలుల ప్రభావం మొదలవుతుండగా సాయంత్రం 6 గంటల వరకు వీడటం లేదు. ఇదే సమయంలో వాతావరణ శాఖ కూడా మరో వారం పాటు వడగాల్పుల తీవ్రత మరింత పెరుగుతుందనే ప్రకటన ఆందోళన కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా పది ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా ఉండటం గమానార్థం. ముఖ్యంగా జిల్లా నల్లగొండలో 45.5 డిగ్రీల సెల్సియస్ గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. పగటి రాత్రిపూట కూడా పూర్తిగా వేడి వాతావరణం నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు మరోవారం పాటు గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు సరాసరి 42-47 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండలతో ఆలస్యంగా సమావేశాలు... నామినేషన్ పత్రాలు దాఖలు ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్ళేందుకు ఎండలను కూడా లెక్కచేయడం లేదు. అయితే భగభగ మండుతున్న ఎండలు ఎన్నికల ప్రచార పరళని నిలువరిస్తున్నాయని చెప్పాలి. ప్రస్తుతం బయటకు వెళ్లాలంటే ఎండ తక్కువ ఉన్నప్పుడే చూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నాయకులకు నెలకొన్నది. ఏసీలలో ఉండే ఆ నేతలంతా ఒక్కసారిగా జనం మధ్య ఎండలో ప్రసంగాలతో అదరగొట్టాలని ప్రయత్నం సాయంత్రానికి అలసిపోయేలా చేస్తుంది. మరోవైపు కార్యకర్తలు సైతం సాయంత్రం 4 గంటల తర్వాత ప్రచారానికి వస్తామని చెప్తుండడంతో సమావేశాలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు ఉదయం సాయంత్రం ఉండేలా జాగ్రత్తలు పడుతున్నారు. సామాజిక మాధ్యమాలే వేదికగా ప్రచారం. పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను చిట్టి రావాలంటే అభ్యర్థులకు సవాలే. సమయం తక్కువగా ఉండటం, మండే ఎండల నేపథ్యంలో ప్రతి గ్రామానికి వెళ్లి ఓటర్లను కలిసే అవకాశం లేదు. ఓటరు వారీగా సమాచారం చేరవేసేందుకు సామాజిక మాధ్యమాలు వేదికగా మారాయి. అభ్యర్థులతో పాటు పార్టీ కార్యకర్తల ప్రచారం, కోసం తెలిచిన ఫేస్‌బుక్ ఖాతాల్లో సైతం వీడియోలను ఆప్‌లోడ్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేర వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల అభిమానులు సైతం వారి పేరిట ఖాతాలను తెరిచి ప్రచార కార్యక్రమాలు, ఇతర వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. గ్రామాల వారిగా వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి అందులో అభ్యర్థుల ప్రచారాలను పోస్ట్ చేసేందుకు కొన్ని బృందాలు పనిచేస్తున్నాయి.

# హాలియా పట్టణంలో ఘనంగా మేడే ఉత్సవాలు







హాలియా, మే 01, (ప్రభాతవార్త):

**ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో**

హాలియాలో పట్టణంలో ఐఎన్‌టీయూసీ నియోజక వర్గ అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్ అధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి హాజరై ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్మికుల, కర్షకుల పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజారమేష్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చంద్రకళ అంజనేయులు, నసీరుద్దీన్, ఐఎన్‌టీయూసీ నాయకులు చెన్న కృష్ణ, యూసుఫ్, అంజి, చాంద్‌పాషా, ముస్తఫా, సైదా, వెంకట్‌గౌడ్, కాశమ్మ, మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

**- సీఐటీయూ ఆధ్వర్యంలో**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని వివిధ జెండాల కింద విభజిస్తూ కార్పొరేటర్లకు కొమ్ము కాస్తూ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, కార్మికవర్గ జెండాలు వేరైనా అజెండా ఒక్కటేనని, కార్మికవర్గ ఐక్యతతో మతోన్మాదులను మట్టికరిపిస్తామని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాలియాలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, సీఐటీయూ నాయకులు పొదిల వెంకన్న, ఎస్‌కే సయ్యద్ హుస్సేన్, యాదయ్య, ఏసోబు, వెంకన్న, రేబెల్లి వెంకటేశ్వర్లు, కారంపూడి ధర్మ సైదమ్మ, అన్నెపాక శ్రీను, అంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, రమేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌టీయూ అధ్వర్యంలో..**

హాలియా పట్టణంలో బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరించి కార్మికులకు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డె సతీష్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, సురబి రాంబాబు, చాపల సైదులు, రావుల లింగయ్య, సైదాచారి, దుర్గారావు, బొమ్మిశెట్టి అంజనేయులు, షేక్ హుస్సేన్, బుర్రి మొగలయ్య, జానకిరాములు, అఖిల్, కేతేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**టీఎస్‌యూటీఎఫ్ అధ్వర్యంలో**

టీఎస్‌యూటీఎఫ్ హాలియా ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం సీనియర్ యూటీఎఫ్ సభ్యులు, గౌరవ సలహాదారులు కోడిమూరి వెంకట్‌రాంరెడ్డి మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, పెద్దవూర మండల అధ్యక్షులు సయ్యద్‌మియా, నాయకులు లింగయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలో అక్రమ మద్యం పట్టివేత

మోటకొండూరు (ప్రభాతవార్త):





పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మోటకొండూరు మండలంలో మోటకొండూరు నుండి వర్టూర్‌కు వెళ్లే మార్గ మధ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేస్తున్న నేపథ్యంలో రూ.17వేలు విలువ గల మద్యం బాటిల్లను గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ తేజం రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరొక్కరికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, మే 1 (ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొక్కరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసార్ మండలం పోచారంకు చెందిన చందన్‌కుమార్(24, హుజూర్‌నగర్‌కు చెందిన రాజేష్(28)తో కలిసి పల్సర్ వాహనంపై విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్నారు. మల్కాపురం గ్రామ శివారులోకి రాగానే ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ రోడ్డు కిందకు వెళ్లి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం పడుపుతున్న చందన్‌కుమార్ మృతి చెందగా, రాజేష్ తీవ్ర గాయాలకు గురయ్యారు. గాయపడిన వ్యక్తిని హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ సిహెచ్‌సికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా మేడే వేడుకలు

చౌటుప్పల్, మే 1 (ప్రభాతవార్త





ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సిపిఎం సీనియర్ నాయకులు గోశిక స్వామి అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మేడే వేడుకలను నిర్వహించారు. ఎండి.పాషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఎండి.ఖయ్యూం, శివ, మొగుదాల రాములు, గోశిక కరుణాకర్, నెల్లికంటి నర్సింహ, గుణమోని స్వామి, ఎండి.అతహర్, ఊదరి గాలయ్య, కోలమోని మల్లేశం, పల్లం ఉత్తరయ్య, బొమ్మకంటి కృష్ణ, ఉప్పుగల శ్రీను, భవన నిర్మాణం, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఏఐటియుసి ఆధ్వర్యంలో..**

ప్రపంచ కార్మిక దినోత్సవ వే డుకలను ఏఐటియుసి, సివిల్ సప్లై హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాలను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, పిల్లి శంకర్, కొయ్యడ క్రిష్ణ, ఉడత రామలింగం, ఎస్.ఎ.రహమాన్, రొండి నర్సింహ, కొండూరు వెంకటేశం, బద్దుల సుధాకర్ యాదవ్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల భిక్షపతి, కుంటి పాపయ్య, కాకి పాండు, సింగపంగ బుచ్చయ్య, గద్దం మల్లయ్య, బెదరకోట యాదయ్య, ఉడుత రాజు, గుండెబోయిన భాస్కర్, దాసరి యాదయ్య, శ్రీను, పోషనగారి అంజయ్య, హమాలీ యూనియన్ నాయకులు పాపగల్ల శంకరయ్య, పిల్లి శంకరయ్య, భిక్షపతి, కొక్కు సైదులు, కె. వెంకటయ్య, సంజీవ, యాదయ్య, కొరగోని ఈశ్వర్, శంకరయ్య, లింగస్వామి, శ్రీకాంత్, నరేష్, స్వామి, బాబు, ధనమ్మ తదితరులున్నారు.

**ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో..**

స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండాను బోయ రామచంద్రం ఆవిష్కరించగా కార్యక్రమంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, కౌన్సిలర్లు ఉబ్బు వెంకటయ్య, సందగళ్ల సతీష్, ఐఎన్‌టియుసి నాయకులు ఎస్.కె.బడేబాయి, ఎండి.రహీం, శామకూర రాజయ్య, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, చెన్నగోని అంజయ్యగౌడ్, గుడ మల్లయ్యగౌడ్, ఎస్.కె.జానీబాబు, మొగుదాల రమేష్‌గౌడ్, ఆవుల ఏసు, పల్లం సత్యం, వసీం, ఊదరి రమేష్, మల్కాపురం నర్సింహ, కోటయ్య, కరీం, యాదగిరి, ఫెరోజ్ తదితరులున్నారు.

## అంటుకున్న అగ్గి

..తాడిచెట్లు ,పైపులు, గడ్డి దగ్దం

...మంటలార్పిన ఫైర్ సిబ్బంది

ఆత్మకూర్(ఎస్)1మే,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని గట్టికల్లు గ్రామ శివారులో గుండుబావి సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు వరి పొలం కొయ్యకాళ్ళు తగలబెట్టేందుకు నిప్పు వేయగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.ఎండ వేడికి మంటల తీవ్రత పెరిగి తాటి చెట్లు వ్యవసాయ బావుల పైపు లైన్లు ,వరి గడ్డి పూర్తిగా దగ్ధం అయ్యాయి.ప్రమాద తీవ్రత పెరగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందివ్వడంతో అక్కడికి చేరుకున్న వారు మంటలను ఆర్పారు.సుమారు 20 ఎకరాల వరకు గడ్డి కొయ్యకాళ్లతోపాటు గడ్డి దగ్ధం అయ్యాయి.

## భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం

చౌటుప్పల్, మే 1 (ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక బంగారిగడ్డ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపులకు అతీతంగా సంఘటితమై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ళ మురళి, కానుగు వెంకటయ్య, ఆవుల ఏసు, ఎజాజ్, ఎండి.హున్నుబాయి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, చోటేబాయ్, బత్తుల విప్లవ్‌కుమార్, ఎండి.ఖలీల్, చిలువేరు శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా మేడే వేడుకలు

**నడిగూడెం,మే01,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు, సభలు నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆటో డ్రైవర్స్, పెయింటర్స్ ఎలక్ట్రికల్, లారీ వర్కర్స్ తదితర యూనియన్‌ల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండాలను ఆవిష్కరించారు. సిరిపురం, కరివిరాల గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సీపీయం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మేకల శ్రీనివాసరావు, మహ్మద్‌అబ్జల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్లపు శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షుడు జాకీర్, తదితరులు మాట్లాడుతూ .. కార్మికుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని



పిలుపునిచ్చారు. హక్కుల సాధనలో రాజీ పడవద్దని అన్నారు. పనికి తగిన వేతనాలు ఇవ్వాలన్నారు. పాలకులు కార్మికుల చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపేందర్, సుధాకర్, యాకూబ్, కొరట్ల శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, బుచ్చిరాములు, శ్రీను, తిరుమలేష్, రాము, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక హక్కులకై నిరంతరం పోరాడుదాం : గన్నా

**చిలుకూరు, మే 1 ప్రభాతవార్త :**

కార్మిక కర్షక హక్కులకై నిరంతరం పోరాడుదామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మేడే ఉత్స వాలలో భాగంగా మండలంలోని బెతవోలు, చిలుకూరు, జెర్రిపోతులగూడేం,నారాయణపూరం గ్రామాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నా మాట్లాడుతూ 1886లో చికాకో నగరంలో కార్మికులు తిరుగుబాటు చేసి ప్రాణాలు ప్రణంగా పేట్టి 8 గంటల పని దినం హక్కులనుసాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు చేపూరి కొండల్, ఎస్‌కె సాయబెల్లి, చిలువేరు అంజనేయులు, గడ్డం శ్రీను, పూల వాసు, ముక్కా లక్ష్మనారాయణ, జిల్లా శ్రీను తదితరులున్నారు.

**పలువురు చేరిక :** మేడే సందర భ్ంగా బిఎస్పీ నుండి కాంపాటి రంజీత్, గంటెపంగు మేరిలు సిపిఐ పార్టీలో చేరారు.



**ఎఐటియూసి ఆధ్వర్యంలో:** ప్రపంచ కార్మికుల దినోత్సవాలను ఎఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాబస్టాండ్ సెంటర్‌లో ఉన్న కార్మికుల దిమ్మె జెండాను అధ్యక్షులు ఎస్‌కె నాగుల్‌మీరా ఆవిష్కరించారు. ఈ కారయక్రమంలో చింతల పుల్లారావు, కెశబోయిన ఉపేందర్, సురగాని సైదులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి



**-సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్**

**మునగాల ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్స వం మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక శ్రామికులందరూ రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం 138వ మేడే వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సిహెచ్.సీతారాం అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ.. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా ప్రజలపైన పడుతున్న ఆర్థిక భారాలను తొలగించడం కోసం మే డే స్ఫూర్తితో ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావలసిన అవసరం ఉందని వారన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైన ప్రైవేటు ఎలక్ట్రీసిటీ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్ యూనియన్, మిల్లు డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్, ట్రాక్టర్ వర్కర్స్ యూనియన్, రిక్షా వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అడ్డాల వద్ద ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జక్కుల గురుమూర్తి, మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, సిపిఐ, ఏఐటియుసి నాయకులు దస్తగిరి, ఎస్.మల్సూర్, సలా రవి, జి.శ్రీను, ఎస్.రాము, మహేష్, కరుణాకర్, శంకర్ రెడ్డి, కోట రామిరెడ్డి, నాగలింగం, లక్ష్మణ్, ఉపేందర్ రెడ్డి, తంగేళ్ల వెంకన్న, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరాలకి బయటికి వెళ్లాలి: తహసిల్దార్

**మునగాల ప్రభాతవార్త:**

ప్రజలు అవసరాలకి బయటికి వెళ్లాలని తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ సూర్యాపేట ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో ఎండల తీవ్రతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ.. ముఖ్యంగా రాబోవు వారం రోజులు మన జిల్లాలో ఎండ తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, ప్రెగ్నెన్సీ వాళ్ళు ఏట్టి పరిస్థితిలో బయటకు రావద్దన్నారు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి విరివిరిగా తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్ఐ అంజిరెడ్డి, ఏవో అనిల్ కుమార్, ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం

**మునగాల ప్రభాతవార్త:**

1886 మే 1న పోరాడి హక్కులు సాధించారని సీఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. బుధవారం మే డే సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో కార్మికులు సిఐటియు జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు, జానయ్య, మైసయ్య, సాలయ్య శీను, నాగయ్య, రవి, సుందర్, భవన నిర్మాణ కార్మికులు, దస్తగిరి, సైదా, నాగరాజు, ఆంజనేయులు, జిపి కార్మికులు ముత్తయ్య, రాజు, వెంకన్న, వెంకటయ్య, పెయింట్ కార్మికులు లింగయ్య, రమేష్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## కాంగ్రెస్‌కు మాదిగల సంపూర్ణ మద్దతు

**నడిగూడెం,మే01,ప్రభాతవార్త :**

నల్గొండ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం అన్నారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ .. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు మాదిగలంతా కాంగ్రెస్ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. నామినేటెడ్ పోస్టులను ఇచ్చేందుకు హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో మాదిగలంతా కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## బీజేపీని గెలిపించాలి

**నడిగూడెం,మే01, ప్రభాతవార్త :**



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్గొండ లోక్‌సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓటర్ల అభ్యర్థించారు. మండల ఎన్నికల ఇంచార్జ్ బండారు కవితా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. బీజేపీని గెలిపిస్తేనే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్రంలో దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్, నాయకులు లతీఫ్, శోభారాణి, మేకల నాగరాజు, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, వీరబాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

**నడిగూడెం,మే01, ప్రభాతవార్త :**



భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ వృద్ధాప్యంతో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు, బీద కార్మికులకు మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మహ్మద్ అబ్జల్ మాట్లాడుతూ .. ప్రతి సంవత్స రం పేద కార్మికులకు దుస్తులను పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్లికార్జున్, ధనయ్య, వీరన్న, పల్లపు శ్రీనివాస్, థామస్, రవి, దుర్గారావు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**మునగాల ప్రభాతవార్త:** మే డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయుసీ మునగాల మండల ఆధ్వర్యంలో ఐఎన్‌టీయుసీ జెండాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుచ్చి పాపాయ్య, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటయ్య, మట్టయ్య, ఇధారాపు బిట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకుందాం

హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త

ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కులను సాధించుకుందామని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు ఎస్.కె.సైదా అన్నారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక జెండాలను ఎగురవేసి ఆయన కార్మికులకు వేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్తం చిందించి పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీప్రభుత్వం కాలరాస్తుందని, కార్మికులందరు ఏకమై ఆ నిర్ణయాలను అడ్డుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష లౌకికవాదులు బలపరిచిన ఎంపి అభ్యర్థి జయవీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వినాయకరావు, గౌరవ అధ్యక్షులు బంక శ్రీనివాసరెడ్డి, కోశాధికారి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు మేళ్లచెరువు



వెంకన్న, లకారపు సైదులు, నాగుల్ మీరా, హుస్సేన్, రాధారెడ్డి, నరసింహారావు, పెయింటింగ్ సంఘంఅధ్యక్షులు నాయుడు, నాగయ్య, కొండలు, ఇమామ్, జానీ, సయ్యద్, బిక్కు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఓట్ల ద్వారా కోట్లను గడించాలి

నేరేడుచర్లటౌన్ మే 1 ప్రభాతవార్త



రాజకీయాన్ని డబ్బుగా వ్యాపారంగా మార్చిన ప్రస్తుత పరిస్థితులలో మేధావులు, విద్యావంతులు ఎన్నిక కావాలంటే ఓట్ల ద్వారా కోట్లను ఓడించవచ్చని పార్లమెంటఎన్నికల్లో ఓటర్లు రుజువు చేయాలని నల్లగొండ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కొన్ని కుటుంబాలు కొంతమంది చేతుల్లో బందీ అయి, రాజకీయ భాగస్వామ్యం ఎండమావిగా మారిందని ప్రజాస్వామ్యం అందరికీ చెందకుండా ఎన్నికైన వారే తిరిగి ఎన్నికవుతున్నారని, పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంగా రాజకీయం మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల గుత్తాధిపత్యం నుండి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధనకు ఓటు ద్వారా అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఓటర్లు మార్పు చెంది మంచి నాయకుడికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు మేధావులు, విద్యావంతులకు టిక్కెట్లు ఇవ్వడం లేదని అందుకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినట్లు పేర్కొన్నారు. రాజకీయ సమానత్వ సాధనకు ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనుభవంతో కొత్త తరహా ఆలోచనలతో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పెన్‌పహాడ్,1మే,ప్రభాతవార్త:



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను మండల కేంద్రంతోపాటు వాడవాడలా సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఎగురవేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి రణపంగ మాట్లాడుతూ యాజమాన్యం పోలీసులు జరిపిన దాడిలో తమ రక్తాన్ని చిందించి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు.నాటి నుండి నేటి వరకు కార్మికులు మే 1న మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నారన్నారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలతో వారి మనుగడకే నష్టంకలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, నెమ్మాది లక్ష్మి,సిఐటియు నాయకులు,జిపి కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శీను, ఒగ్గు శీను,కోట సైదులు, సలిగంటి అంజయ్య, రణపంగ వెంకన్న, నకరికల్లి నరసయ్య, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# సీపీఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

గుండాల ప్రభాతవార్త:



మే డే స్పూర్తితో కేంద్రంలోని బీజేపీ సర్కారును గద్దించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండల పరిధిలోని నూనెగూడెం, గుండాల, రామారం, సీతారాంపురం, పెద్ద పడిశాల, మరిపడిగ, మాసానిపల్లి బండ కొత్తపల్లి, వస్తాకొండూరుతో పాటు పలు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఎం, సీఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, ఎం.బాలయ్య, అనంతుల పెదరామయ్య, అండం రాంరెడ్డి, మద్దెపురం మల్లయ్య, గన్న సోమిరెడ్డి, అన్నెపర్తి మొగులయ్య, మచ్చ కొండల్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా తంగళ్ళపల్లి నాదబ్రహ్మాచారి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తంగళ్ళపల్లి నాద బ్రహ్మాచారిని నియమిస్తూ బుధవారం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధికార ప్రతినిధి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా నాయకులు మహేందర్ గుప్తా, కార్యదర్శి గిరిధరాచారి, రత్నపురం శ్రీశైలం, మండల అధ్యక్షులు సురేష్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు రత్నపురం బలరాం, ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్, నామోజు రాజు చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యువతి అదృశ్యం, కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఏసుదయ అనే యువతి కనిపించడం లేదని ఫిర్యాదు అందినట్లు ఎస్ఐ జి.ముత్తయ్య బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శివాలయం బజార్‌కు చెందిన తోట పద్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. ఇద్దరికీ వివాహాలు కాలేదన్నారు. ఇందులో చిన్న కూతురు తోట ఏసుదయ (26) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. బుధవారం ఉదయం ఏసుదయ తల్లి పెద్ద కుమార్తె వెంకటరమణను తీసుకొని పింఛన్ డబ్బుల కోసం పోస్టాఫీస్‌కు వెళ్లి ఇంటికి రాగా ఏసుదయ కనిపించకుండా పోయినట్లు తెలిపిందన్నారు. ఈ విషయంలో చుట్టు పక్కల వెతికినా ఆమెకీ లభించలేదన్నారు. అక్క వెంకట రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మండలంలో ఘనంగా 138వ మేడే ఉత్సవాలు

నూతనకల్,1మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బుధవారం 138వ మేడే ఉత్సవాల సందర్భంగా ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వివిధ కూడళ్ల,గ్రామాలలో పలు కార్మిక సంఘాలు జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

తిప్పరారం,1మే,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వల్లూరి సుబ్బారావు తన ఇంట్లో అప్పల సుదర్శన్, ఈట నాగరాజు, ఉప్ప రాజేష్, బైరం దశరథలు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ పగడాల పాపులు ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి రూ.7610 నగదు,4 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన తీన్మార్ మల్లన్న

బీబీనగర్, మే 1 ప్రభాతవార్త



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మర్యాద పూర్వకంగా కలిశారు. తన గెలుపు కోసం సహకరించాలని, తనకు మద్దతు కూడగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసుల ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులు నియామకం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

బుధవారం బెల్లంకొండ ఉపేందర్, నాగెల్లి శ్రీనివాస్ రెడ్డిలను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, భాజపా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బీజేపీ కిసాన్ మోర్చా పట్నం శ్రీనివాస్, దళిత మోర్చా కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలి

...సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

**చండూరు రూరల్,1మే,(ప్రభాతవార్త):** అమరవీరుల త్యాగాల స్పూర్తితో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని, మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా చండూరు మండల పరిధిలోని చండూరు మున్సిపాలిటీ,నేర్మటలో,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పని ప్రదేశాలలో సిఐటియు జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరవీరుల రక్తంలోనుండి పుట్టిన ఎర్రజెండా అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించిందన్నారు.సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న బిజెపి మోడి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలన్నారు.కార్మిక స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి



మోగుదాల వెంకటేశం,సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాశం లింగయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నేపర్తి చిన్న వెంకన్న, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్,ఉపాధ్యక్షులు నాగిళ్ల లక్ష్మయ్య, బేర భిక్షమయనయ, దాసరి కృష్ణయ్య,భాస్కర్ ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.




# సాహితీ మేఖల ఒక ధృవతార



**చండూరు,1మే,(ప్రభాతవార్త):** 90 ఏళ్లలో 106 పుస్తకాలను ప్రచురించి చండూరు సాహితీ మేఖల తెలుగు సాహిత్య వినీలాకాశంలో ఒక ధృవతారలా ప్రకాశిస్తోందని సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ ప్రశంసించారు. హైద్రాబాద్ రవీంద్రభారతిలో సాహితీ మేఖల ప్రచురించిన 3పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మరో పదేళ్ల శతాబ్ది ఉత్సవాలను జరుపుకోనున్న సంస్థ వైభవాన్ని కొనియాడారు. ఎందరో కవులకు సాహితీ మేఖల వేదిక అయిందని ,1940దశకంలోనే సంస్థ వ్యవస్థాపకులు అంబటిపూడి వెంకటరత్నం నాటకాలు రాయడమే కాకుండా ప్రదర్శనలు నిర్వహించడం గొప్ప విషయం అని ప్రస్తుతించారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రచయితలకు అభినందనలు తెలియజేశారు.సంస్థ కార్యదర్శి పున్న అంజయ్య సాహితీ మేఖల సభ్యులు దేశిక సోదరులను పరిచయం చేశారు. ఇడికుడ సచ్చిదానందం గ్రంథ సమీక్ష నిర్వహించారు. సాహితీ మేఖల వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య అతిథులను జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సాహితీ మేఖల సభ్యులు మద్దోజు వెంకట సుధీర్‌బాబు,డా.ఐ నిర్మాలానందం, కస్తురాజ్ తల్లనేని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**మునుగోడు,1మే,(ప్రభాతవార్త):** మునుగోడు మండలం సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని నేరేటిగూడెంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం పెద్ద సంఖ్యలో మునుగోడులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేరటి సైదులు, యంపల్ల యాదగిరి, నేరటి స్వామి(బాలు)లతోపాటు యంపల్ల లింగయ్య, నేరటి నగేష్, నేరటి దశరథ, నేరటి యాదయ్య, పోలగోని హుస్సేన్,యంపల్ల లింగయ్య, యంపల్ల భీమయ్య, నేరటి పరమేష్, యంపల్ల పెద్ద లింగయ్య,నేరటి పెద్ద మల్లయ్య, నేరటి స్వామి, సింగారంకు చెందిన జినుకుంట్ల మల్లయ్య నకరికంటి అడవయ్యలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పున్న కైలాస్‌నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ఎంపిపి కర్నాటి స్వామి,మాజీ ఎంపిపి పోలగోని సత్యం, జిల్లా నాయకులు నస్పూరి విష్ణువర్ధన్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం భూపాల్‌రెడ్డి, జిల్ల వెంకన్న, జంగం రాములు, ఉప్పునూతల చిన వెంకన్న, పిట్టల శ్రావణ్‌కుమార్, యంపల్ల వెంకన్న, నేరటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,1మే,(ప్రభాతవార్త):** మంగళవారం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మొదటి ర్యాంకు ,స్టేట్ రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యధిక మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వ కారణమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు వివిధ హోదాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రతి సంవత్సరం మంచి



ఫలితాలను సాధిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను , ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఏఎస్ఎన్ మూర్తి,బంధనాందం, సురేష్ ,దోటి వెంకన్న, అనంత చంద్రశేఖర్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోడ విజయ్, తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ స్టేట్ ర్యాంకర్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**నాంపల్లి,1మే,(ప్రభాతవార్త):**



మంగళవారం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్టేట్ రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు. సన్మానం పొందినవారిలో 10/10 జిపిఏ సాధించిన నేతల్ల మనోజ్,9.8మార్కులతో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన అబ్బనబోయిన అక్షిత,9.7జిపిఏ సాధించిన నారెడ్డి భరత్‌రెడ్డి, భువనగిరి మణికంఠలు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యధిక మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదివిన పాఠశాలకు , తల్లిదండ్రులకు,పుట్టిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.నాంపల్లి మండల కేంద్రంలో పాఠశాల స్థాపించి 3 సంవత్సరాలలోనే ఉత్తమ ఫలితాలను తీసుకువచ్చిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను , ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఏఎస్ఎన్ మూర్తి,దోటి వెంకన్న, అనంత చంద్రశేఖర్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోడ విజయ్, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**చౌటుప్పల్, మే 1 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తగదని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. క్రిశాంక్ పై అక్రమ కేసులు నమోదు చేసిన పోలీసులు హైద్రాబాద్‌కు వెళ్తున్న క్రమంలో పంతంగి టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకుని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని ధర్నా నిర్వహించారు. భే షరతుగా క్రిశాంత్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.




## సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**మునుగోడు,1మే,(ప్రభాతవార్త):** మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయం ముందు 138వ మేడే సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం జెండా ఆవిష్కరించారు.తమ హక్కుల సాధనకోసం కార్మికులు, ప్రభుత్వానికి జరిగిన కాల్పుల్లో వందలాదిమంది చనిపోయారని , వారి రక్తపు మడుగులో పుట్టిందే ఎర్ర జెండా అన్నారు.నాటి నుండి నేటి వరకు సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, వివిధ కార్మిక సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు**

**చిట్యాల రూరల్, మే 1, ప్రభాతవార్త:** ఎన్నో విరోచితమైన పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కే ప్రయత్నం చేసిందని, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. చికాగో నగరంలో పెట్టుబడి పారిశ్రామికవేత్తలపై కార్మికులు చేసిన విరోచితమైన పోరాట ఫలితంగానే ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల దినోత్సవం మేడే జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. నాడు కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు తీసుకొస్తే నేడు మోడీ ప్రభుత్వం చట్టాల సవరణ చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ పోరాటంలో ప్రజలు కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆపార్టీ అనుబంధ కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు జిల్లా లక్ష్మయ్య జెండాను ఎగరవేశారు. కార్మిక సంఘాలు, పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో శాంతి సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా యాదయ్య, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, మాజీకార్యదర్శులు బొబ్బల శంకర్‌రెడ్డి, బొడిగె బక్కశెట్టి, సీమ అంజయ్య, ఏర్పుల రాములు, సర్గాల అశోక్, బెదరకొట సైదులు, జిల్లా లింగస్వామి, చెరుకు వెంకటేష్, గరిషె శంకరయ్య, సీమ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులున్నారు.




# ఘనంగా కార్మిక దినోత్సవం

*చిట్యాల, మే 1, ప్రభాతవార్త:*

చిట్యాల మండల కేంద్రంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు జిట్టా నగేష్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ పాలకపక్షాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 8 గంటల పని విధానం కాకుండా 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసిందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను పెట్టుబడి వర్గాల ప్రయోజనం కోసం తీసుకొచ్చిందని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలపై అధిక భారాలు మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు జాతీయ రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో మేడే ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వద్ద జిట్ట నగేష్, మేకల లింగయ్య స్మారక భవనం వద్దఅవిశెట్టి శంకరయ్య, రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ వద్ద ఇయాల మారయ్య, లారీ డ్రైవర్స్ యూనియన్ వద్ద ఎండి అజీజ్, హమాలీ కార్మిక సంఘం వద్ద మోటే కృష్ణయ్య, ఐడియల్ వర్కర్స్ యూనియన్ వద్ద నాగయ్య, క్లాత్ అండ్ రెడిమేడ్స్ వర్కర్స్ యూనియన్ వద్ద ఆఫ్జల్, భవన నిర్మాణ కార్మిక సంఘం వద్ద స్వామి, కనకదుర్గ సెంటర్ వద్ద షీలా రాజయ్య, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ దగ్గర బరాల స్వామి, కూరగాయల హమాలీ వర్కర్స్ యూనియన్ వద్ద దూడల యాదయ్యలు, సిఐటియు జిట్ట సరోజ, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, వివిధ ప్రజాసంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కడకంచి నరసింహ, ఏనుగు వెంకట్‌రెడ్డి, పాల లక్ష్మయ్య, జడల నరసింహ, పబ్బుస్వామి, మేడి సుగుణమ్మ, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బాకీ అండాలు, రమాదేవి, వెంకట్‌రెడ్డి, సిలివేరు అంజయ్య, లడే రాములు, బొడ్డు బాబురావు తదితరులు ఉన్నారు.



# బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రచారం

*చిట్యాల, మే 1, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిట్యాల మున్సిపాలిటీ 98వ బూతులో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు, బూత్ కోఆర్డినేటర్ మాస శ్రీనివాస్ ప్రచారం చేపట్టారు. నరేంద్రమోడీ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, భువనగిరి పార్లమెంట్ సభ్యురాలుగా పోరా నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బానుక ఉదయ్ సేన, బిజెపి సీనియర్ నాయకులు కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్‌గౌడ్, గుజ్జ రాజేష్, బన్నీ తదితరులు ఉన్నారు. చిట్యాల పట్టణంలో 102వ బూతులో చిట్యాల బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ ఆధ్వర్యంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న గౌడ్ పద్మశాలి నాయకులు సంగిశెట్టి నరసింహ, గంజి తులసీదాస్ పాల్గొన్నారు.

# బూర గెలుపుకై నాయకుల ఇంటింటి ప్రచారం

*రామన్నపేట, మే1 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో, సిరిపురం గ్రామంలో బుదవారం భువనగిరి పార్లమెంటు బి.జె.పి అభ్యర్ధి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.టి.సి, సింగిల్‌విండో డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రధాని నరేంద్రమోడీ అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభివృద్దే ధ్యేయంగా పనిచేసారని, మూడోసారి ఆయనను తిరిగి ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్కా చంద్రకళ, కొమ్ము యాదయ్య, సింగం లింగయ్య, గుంటోజు కృష్ణమాచారి, కడారి వెంకటేష్, కూనూరు సుధాకర్, బోడ యాదగిరి, వడ్డేపల్లి శ్రీనివాస్, చల్లమల్ల మల్లేష్, సుర్వి హరిబాబు, చినపాక స్వామి, గురుకు సైదులు, నకిరెకంటి సుదర్శన్, మోటె బీరప్ప, భాషబోయిన శ్రీనివాస్, వనం వెంకటేష్, దూలం రవి, పొట్టబత్తిని సత్యనారాయణ, గర్దాసు బాలచందర్, పడాల చంద్రయ్య పాల్గొన్నారు.



# కట్టంగూర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కట్టంగూర్, మే 1,ప్రభాతవార్త** మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కట్టంగూర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబర్చినట్లు కట్టంగూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య వెల్లడించారు. ఈమేరకు ఆయన అందించిన వివరాల ప్రకారం కట్టంగూర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులలో మొత్తం 103మంది పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 97మంది ఉత్తీర్ణులు కాగా అరుగురు ఫెయిల్ అయ్యారని, పాఠశాల విద్యార్థులు 94శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. ఇందులో ఊట్కూరి పంచశ్రీ 9.7మార్కులు, జాల కల్యాణి 9.7, వై.తారాశ్రీ 9.5, జి.అంజలి, జి.పావణి, వై.ప్రణవి, బి.గణేష్‌లు 9.3జిపిఎ సాధించినట్లు చెప్పారు. ఈసందర్భంగా పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించడంపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.




# ఉత్తమ ఫలితాలు సాధించిన సెంటన్స్ హై స్కూల్

*నకిరేకల్, మే 1, ప్రభాతవార్త:*






నకిరేకల్ మండల కేంద్రంలోని సెంటెన్స్ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు 29 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాయిగా 29 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో 10/10 జీపిఎ సాధించిన విద్యార్థినిలు ఆకాంక్ష శివకుమార్ డాటర్ ఆఫ్ శివకుమార్ కొండ రుచిక డాటర్ ఆఫ్ సాగర్ రెడ్డి ఉత్తీర్ణతలు సాధించారు వీరిని స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ వారిని అభినందించారు.

# కార్మికులను కట్టుబానిసలుగా చేసేందుకు కుట్ర

**వృత్తిసంఘాల రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్**



*కట్టంగూర్, మే 1,ప్రభాతవార్త*

కట్టంగూరు మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా మే డే కార్యక్రమాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వృత్తి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మి నారాయణ హాజరై స్థానిక సిపిఎంభవన్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు వడిగట్టిందన్నారు. 8 గంటలకు బదులు 12 గంటలు పనిచేసే విధానాన్ని తీసుకువచ్చి కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న అంజయ్య,మండల కన్వీనర్ పొడిచేటి సులోచన,కో కన్వీనర్ కట్టభక్కయ్య, గుడుగుంట్ల రామక్రిష్ణ జాల రమేష్, పందుల లింగయ్య యరకాల శ్రీను,పొడిచేటి లింగరాజు,బ, అక్బర్ సలీమ్, కత్తుల రామలింగయ్య,ఆటో యూనియన్ మేడి శ్రీను,ముస్కు రవీందర్, కోర్వి దుర్గయ్య ఆశా, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మే 1 ప్రభాతవార్త*

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను బుధవారం సిపిఐ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్లుయు బచ్చనగోని గాలయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, ఎన్.ముత్యాలు, వీరమల్ల యాదయ్య, గడ్డం యాదగిరి, సుర్వి నర్సింహా, సింగపంగ రమేష్, గాలయ్య, సుధాకర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, మే 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మలిదశ తెలంగాణ ఉద్యమనేత పల్లపు బుద్దుడు,మాజీ ఎంపిటిసి సభ్యులు పొలగోని స్వామి, జనపాల శ్రీను, నడింపల్లి గోపాల్, రూపని యాదయ్య, పాకాల దినేష్‌లతోపాటు పలువురు ఆపార్టీ రాష్ట్ర నాయకులు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు గ్యారెంటీలు అమలు చేసిందని, రుణమాఫీ ఆగస్టు15లోపు పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ త్వరలో జరిగే భువనగిరిలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుపై ఓట్లు వేయించి అత్యధిక



మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ, జిల్లా నాయకులు, కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు నాయకులు పట్ల జనార్ధన్, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**తుంగతుర్తి, మే 1 ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు కార్నర్ మీటింగ్ రోడ్‌షో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మందుల సామేల్ మాట్లాడుతూ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచే ృసిన భువనగిరి పార్లమెంటు ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోవర్ధన్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు



పెండెం రామ్మూర్తి, పెద్దబోయిన అజయ్, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి: ఎంఏఓ





**ఆలేరు ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి దీప్తి అన్నారు. బుధవారం ఆలేరు మండల పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొలనుకొండ, శ్రీ లక్ష్మీనరసింహ, బజ్జూరి విశ్వనాథం, రాజరాజేశ్వరి, ఆగ్రోస్ కొలనుపాకక, ఎరువులు, విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసి ఎరువుల, విత్తనాల స్టాక్ రిజిస్టర్లను పరిశీలిచి గోడౌన్‌లలో గల ఎరువులను పరిశీలించి రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రశీదు తప్పకుండా తీసుకోవాలని, తెలుగు సాహిత్యంలో విత్తనం గురించి ఒక మంచి నానుడి ఉందని, అదేంటంటే విత్తు మంచిదదైతే, మొక్క మంచిదవుతుందని, మనం ఎంపిక చేసిన విత్తనం మంచిదైతే పంట చక్కగా ఉంటుందని తెలిపారు. లైసెన్స్ కలిగివున్న అధీకృత డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు ఉన్న సంచులు సరైన సీలుతో ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలని, విత్తన సంచులపై విత్తనరకం, లాట్ నంబర్, గడువు తేదీ తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకొన్న తరువాత మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, దీనిపై రైతు, డీలర్ సంతకం తప్పకుండా ఉండాలని సూచించారు. హైబ్రిడ్ విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విత్తనరకం, భౌతిక స్వచ్ఛత, మొలకెత్తే స్వభావం, జన్యుపర నాణ్యతను లేబుల్ మీద ఉన్నాయో లేదో గమనించి కొనుగోలు చేయాలని, సీల్ తీసి ఉన్న విత్తన సంచులు, పగిలిన విత్తన ప్యాకెట్లు, మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాన్ని కొనుగోలు చేయరాదని, విత్తనాన్ని కొనుగోలు చేసే క్రమంలో విత్తన సంచి బరువు తక్కువగా అనిపిస్తే డీలర్ ముందు తూకం వేయించి తక్కువగా ఉన్న విత్తనాన్ని డీలర్‌కు ఇచ్చి కొత్త విత్తనాన్ని తీసుకోవాలని, విత్తనం ఎక్కడ తయారీ అయ్యిందో ఏ కంపెనీ వారు పంపిణీ చేసారో, విత్తనం అమ్మిన దుకాణదారుడి ద్వారా తెలుసుకోవాలని, పంటకు నష్టం జరిగితే రైతుకు రశీదే కీలక ఆధారం అని, కాబట్టి పంట కాలం పూర్తయ్యే వరకు కొనుగోలు చేసిన బిలల్లును(రశీదును) జాగ్రత్తగా భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగార్జున, శాలిని, శివకుమార్, రైతులు, సహకార శాఖ సిబ్బంది, ఎరువుల దుకాణాల నిర్వహకులు పాల్గొన్నారు.

# గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా గణేష్ నాయక్ నియామకం

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండల గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా వంకుడోత్ రమేష్ నాయక్‌ను నియమించినట్లు గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రాము నాయక్ తెలిపారు. బుధవారం ఆయన నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి లచ్చిరాం, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడుముల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కనకయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 5 శాఖలు తెరుచుటకు అనుమతులు మంజూరు



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నూతనంగా 5 శాఖలు తెరుచుటకు అనుమతులు మంజూరీ చేశారని బుధవారం బ్యాంకులో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సీఈఓ సీత శ్రీనివాస్ తెలియజేశారు. అతి త్వరలోనే బ్యాంకు యొక్క నూతన 5 శాఖలను కొండమల్లేపల్లి, ఇబ్రహీంపట్నం, ఆమన్‌గల్, కల్వకుర్తి, తుర్కయాంజాల్ పట్టణలలో ప్రారంభించనున్నామని తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు 325 కోట్ల వ్యాపారం సాధించిందని, రూ.2.57 కోట్ల నికర లోనము ఆర్జించినట్లు, ప్రస్తుతం గల 9 శాఖలకు అదనంగా 5 శాఖలను కలిపి మొత్తం 14 బ్రాంచీలుగా విస్తరించి, రానున్న రోజులలో మరెన్నో మైలరాల్లు సాధించగలమని తెలియజేశారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పి



**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్ రెడ్డిని బుధవారం కోర్టు సముదాయంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రైల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షణ అమలు తదితర అంశాలను ఎస్పీ జిల్లా ప్రధాన నాయ్యమూర్తితో చర్చించారు. కోర్టు అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారము చూపాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్ అందజేసిన ఎస్పి



**ప్రభాతవార్త సూర్యాపేట:**

జిల్లా హోంగార్డు శాఖలో పనిచేస్తున్న ఆంజనేయ చారి కుమారుడు నితిన్ సాయి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారము మెరిట్ స్కాలర్షిప్ చెక్కును అందజేసి అభినందించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన ఎస్‌పిఆర్ స్కూల్

*నల్లగొండ, మే 1, ప్రభాతవార్త:*

గత 19 సంవత్సరాలుగా ఎస్ఎస్‌సి ఫలితాలలో 100 శాతం ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర ఎస్ఎస్‌సి బోర్డు మంగళవారం ప్రకటించిన ఫలితాలలో కూడా 100 శాతం ప్రథమ శ్రేణి ఫలితాలను, 15 మంది విద్యార్థిని, విద్యార్థులు 10 జిపిఏ సాధించి జిల్లాలో ప్రభంజనం సృష్టించిన ఏకైక పాఠశాల ఎస్‌పిఆర్ స్కూల్ అని పాఠశాల చైర్మన్ డాక్టర్ బి. హిమవంత రెడ్డి పేర్కొన్నారు. 10/10 జిపిఏలను గుండ్ల సాయి చరణ్, టి. కులశేఖర ముకుంద, కే. అశ్విత రెడ్డి, ఎన్. తన్మయి. ఎం. హర్షిత్ శామ్యూల్, గిరి,సాయి చరణ్, ఇ. నేత్ర రెడ్డి, ఎల్ సాయి రిషిత, డి. నందిని, డి. నిర్మల, వి.యశశ్రీ ఏ. సాయి మహేష్, వి. వైష్ణవి, జి.జైత్రీ, జి. శ్రీవిద్య, 9.8 జిపిఏలను 12 మంది విద్యార్థులు 9.7 జిపిఏలను 7గురు, 9.5 జిపిఎను 13 మంది విద్యార్థులు, 9 మంది విద్యార్థులు 9.2, నలుగురు విద్యార్థులు 9 జీపిఏ పైగా 73 మంది సాధించి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల సరస్పాండెంట్ నన్నూరి రామిరెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు



అభినందనలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టరన కే వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం. అంతోని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సిసిఈ, విద్యా బోధన, అసైన్మెంట్ సిస్టం, రోజువారి వర్క్ షీటన మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధ్యాపకులచే ఎప్పటికప్పుడు సరికొత్త నూతన విధానాలను అవలంభించడం వలన ఈ ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజయాన్యం పేర్కొంది.

## 10 ఫలితాలలో ప్రేరణ స్కూల్ విజయ దుందుభి

*నల్లగొండ అర్బన్, మే 1, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల కనకదుర్గ కాలనీ కాలనీ ప్రేరణ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. ఫలితాలలో వి. భవిష్య శ్రీ 10/10 జిపిఏ సాధించగా, 9.8 జిపిఏలను రిత్విక్ రెడ్డి, ఆకాంక్ష, నందిని, 9.7 జిపిఏలను 13 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన ఎన్నారై ప్రేరణ స్కూల్ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఏ విష్ణువర్ధన్ రెడ్డిలు అభినందించారు. అదేవిధంగా ఉత్తమ ఫలితాలకు కృష్ణాసిన పాఠశాల ఉపాధ్యాయిన్ని తల్లిదండ్రిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో స్రవంతి విద్యార్థుల ప్రతిభ

*నల్లగొండ అర్బన్, మే 1, ప్రభాతవార్త:*



పదవ తరగతి స్టేట్ బోర్డు మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో స్రవంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. జి. నిఖిల 10/10 జీపిఏను సాధించింది. 9.8 జీపిఏను పి. మనీషా, బి. సాయి వర్ష, జి సాయి శశాంక్‌లతో పాటు 9.7 జీపిఏలను వి. మాధవి, ఏ. గాయత్రి, బి. వరున్ కుమార్‌లు సాధించారు. మొత్తం 59 మంది విద్యార్థులలో 39 మంది విద్యార్థులు 9 జీపిఏను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా ఐఐటి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో వందలోపు ర్యాంకులను 70 శాతం ఐదు సార్లు సాధించినట్లు కరస్పాండెంట్ వారాణసి రజినికాంత్, ప్రిన్సిపల్ ఎస్‌యువి రమణ తెలిపారు. పాఠశాలలోని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కట్టంగూర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

*కట్టంగూర్, మే 1,ప్రభాతవార్త*



మండలకేంద్రమైన కట్టంగూర్‌లో భువనగిరిలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ 193వ బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈకార్య క్రమంలో మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని ఝాన్సీ నర్సింహగౌడ్, బుచ్చాల వెంకన్న, చెరుకు సైదులు, కానుగు లింగయ్య, నర్సింగ్ లింగయ్య, పోగుల రాజేందర్, పొడిచేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలంటూ ప్రచారం

*కట్టంగూర్, మే 1,ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంట్‌లో బిజెపి తరపున పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలకేంద్ర ఆవాసప్రాంతమైన అంబటివాగులో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, ముడుసు బిక్షపతి, సిద్దగోని మల్లిఖార్జున్‌గౌడ్, పెద్ది సతీష్, పెద్ది గణేష్, గాదగోని సురేష్, గాదగోని వేణు, అంతటి రాజు, బత్తిని నాగరాజు, పర్నె కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

*బీబీనగర్, మే 1 ప్రభాతవార్త*

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్టలింగ్ స్టోన్ ఎక్స్ వర్కర్స్ యూనియన్, గ్రామ పంచాతయీ వర్కర్స్ యూనియన్, టో, డ్రైవర్లు, తదితర కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీరాములు, టంటం వెంకటేశం, మంద కిరణ్‌కుమార్, రేసు రామచంద్రారెడ్డి, ఎరుకల భిక్షపతి, మూణేశ్వర్‌రెడ్డి, పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, మంద యాదగిరి, నోముల బస్వారెడ్డి, శంకరయ్య, కట్ట శేఖర్, గడ్డమీది కృష్ణ తదితరులున్నారు.






## విద్యార్థిని సన్మానించిన అంకూరి నరసింహ

*దేవరకొండ, మే 01, ప్రభాతవార్త:*



మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి కుమారుడు ఎర్ర అభిరామ్ పదవ తరగతి పరీక్షల్లో 8.5 జిపిఏ ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ కొండ భీమనపల్లిలో ఆయన స్వగృహానికి వెళ్ళి అభిరామ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట వెంకటయ్య, ఆంజనేయులు ఉన్నారు.

## ఘనంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం

*దేవరకొండ, మే 01, ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలో బుధవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఐక్యతతో కార్మికులు తమ డిమాండ్ల నెరవేర్చుకోవచ్చుని, ప్రభుత్వాలు వారికి బాసటగా నిలిచినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని నరసింహారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పునూతల వెంకటయ్య, దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, జూలూరి వెంకట్‌రాములు, పల్లా రంగారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కిన్నెర యాదయ్య, పగిళ్ల బుచ్చయ్య, తోటపల్లి నగేష్, మైనోదిన్, నీల వెంకటయ్య, కందుకూరి శ్రీను, జ్యోతి బస్సు తదితరులు పాల్గొన్నారు. చీ

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

*దేవరకొండ, మే 01, ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండలం వర్ధమానిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంతు, శ్రీను, రాములు, సురేష్, కిషన్‌తో పాటు పలువురు బుధవారం దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

త్రిపురారం,1మే,ప్రభాతవార్త:

కార్మికుల సంక్షేమం,హక్కుల సాధన కొరకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని నాగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని పెద్ద దేవులపల్ల రెడ్డీస్ ల్యాబ్ వద్ద బిఆర్ఎస్‌కెవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కామర్ల జానయ్య,పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, రాజారామ్‌సింగ్, మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు,శీను, కృష్ణయ్య,శేఖర్,తదితరులు ఉన్నారు.

ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో :

స్థానిక రెడ్డీస్ ల్యాబ్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబటి రాము,నాయకులు నరేందర్,కార్మిక సంఘం నాయకులు,తదితరులు ఉన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో:

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే దినోత్సవ వేడుకలు సిపిఎం అనుబంధ కార్మిక విభాగం సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు.సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దైద శీను, సంఘం మండల కార్యదర్శి నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కాన్వీనర్ కొప్పు వెంకన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య, అసంఘటిత రంగ కార్మిక నాయకులు రామకృష్ణ,అంజయ్య, ఎస్‌కె జానీ, రామచంద్ర, వెంకనన బైరం శీను,హుస్సేనమ్మ,భద్రమ్మ, ముత్తమ్మ,తదితరులు ఉన్నారు.అదేవిదంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం , కృషి విజ్ఞాన కేంద్రంలో మేడు వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

త్రిపురారం,1మే,ప్రభాతవార్త:



ప్రజా స్వామ్య పరిరక్షణకు ఆయుధంగా ఉపయోగపడే ఓటు హక్కును సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు కోరారు. మండలంలోని సత్యనారాయణ పురం గ్రామంలో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులచే నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామస్తులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం భూసాంద్రత పరిరక్షణకు రసాయనిక ఎరువులు వినియోగం తగ్గిస్తూ జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డాక్టర్ సుమాలిని ,డాక్టర్ మీనా ,తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు ఏకం కావాలి

## ఘనంగా మేడే వేడుకలు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



కార్మికుల హక్కుల సాధనకు అసంఘటిత కార్మికులు ఏకం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో బుధవారం నిర్వహించిన మేడే కార్యక్రమంలో పాల్గొని జెండాను ఎగురవేశారు. అనంతరం అయనమాట్లాడుతూ భారతదేశంలోనే కార్మికుల కోసం ఐఎన్‌టియుసి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు నక్క నగేష్, కార్యదర్శి బంటు రామచంద్రు, ఎంపిటిసి అప్పనబోయిన యాదమ్మ, ఎస్సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసిపట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా, పొలిశెట్టి అజయ్, జిల్లా వెంకటేశ్వర్లు, రామాంజి శంకర్, రవి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా పట్టణ ఐఎన్‌టియుసి అధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం జెండాను పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యత, హక్కుల కోసం అమెరికా దేశంలోని షికాగోనగరంలో 1886 సంవత్సరాలో భారీ ప్రదర్శన నిర్వహించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిత మెజార్టీతో గెలిపించాలన్నారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతలకొప్పుల సైదులుమాదిగ, షేక్ చాంద్‌పాషా, నర్సింగ్ వెంకటేశ్వర్లు,నీరుకంటి నారాయణ, ఇమ్రాన్‌ఐఎన్‌టియుసి కార్మికులున్నారు. అదే విధంగా మిర్యాలగూడ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ముక్కెర అంజిబాబుయాదవ్ అధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, జడ రాఘవులుయాదవ్,



గోపాలకృష్ణ, సత్యం, మాన్యానాయక్, వెంకటేశ్వర్‌రావు, టిఎన్‌టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిఎస్‌యుటిఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కార్యాలయం(టీచర్స్ భవన్) వద్ద ఉద్యమ పతాకాన్ని పాల్వాయి శ్రీనివాస్ ఎగురవేశారు. అయన వెంట జి.నాగమణి, బక్కా శ్రీనివాసాచారి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చిన్నవెంకన్న, అమరయ్య, మండల బాధ్యులు వేదశ్రీ, మధుసూదన్, సత్యం, జె.సైదులు, సల్మాన్, జిల్లా బాధ్యులుసురేందర్‌రెడ్డి, రాంబాబు, ఎల్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఎర్ర జెండా కార్మికులకు అండ: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డిదశాబ్దాలుగా కార్మికుల సంక్షేమానికి పోరాటం చేస్తున్నామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు అనుబంధ కార్మికసంస్థల నేతలతో జెండాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎర్ర జెండా కార్మికులకుఅండగా ఉంటుందని, సిపిఎం పార్టీ కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన పెంపు ఇతర అంశాలను సాధించుకునేందుకు నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్,మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, అంజద్, రాంమూర్తి, రామారావు, పరుశురాములు, దేశిరాంనాయక్, పాండు, కుర్రా సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం, బాదలాపురం, ఈదులగూడెంలలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఈనెల 2న ఉదయం 7గంటలనుండి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్ తెలిపారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ గృహ,వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

## బిజెపి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ బుధవారం మండల ఇంచార్జి కనపర్తి సత్యప్రసాద్ అధ్వర్యంలోవిస్తృత ప్రచారం చేపట్టారు. మిర్యాలగూడ మండలంలోని గోపసముద్ర తండాలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారపత్రాలు పంచిఅవినీతి రహిత సమర్థవంతమైన పాలనకు మూడోసారి మోదీని ప్రధానిగా చేయాలన్నారు. అర్హులంతా సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులి విద్యాసాగర్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధన మేరకే ఇటుకబట్టీలకు మట్టిని తరలించాలని గనులశాఖ జిల్లా అదనపు సంచాలకులు జాకబ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని పలు ఇటుకబట్టీలను గనులశాఖ అధికారులు బాలు, అనంద్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటుక బట్టీలు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు చెరువు మట్టి తరలింపులో నిర్ణీతఫీజులను చెల్లించి బిల్లులను వినియోగించాలన్నారు. అనధికారిక మట్టి తరలింపులపై అనుమతులు ఉన్న వారి నుండే మట్టిని తరలించుకోవాలన్నారు.ఇటుక బట్టీల ఏర్పాటుకై అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇటుక బట్టీల వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఇటుకబట్టీల నిర్వాహకులు బత్తిని మోహన్‌రావు, బండారు ప్రసాద్, పి.ప్రభాకర్, రమణ, సీతారాంరెడ్డి, వై.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితమై కార్మిక హక్కులను సాధిస్తాం

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలో బిఅర్ఎస్‌పార్టీ అధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హాజరై మాట్లాడుతూ హక్కులను సాధనించుకునేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులు తమ హక్కుల కోసంరక్త చిందించి, పోరాడి సాధించిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్టీసి బస్టాండ్ అవరణలో బిఅర్ఎస్ అటో యూనియన్ అధ్వర్యంలోఏర్పాటు చేసిన జెండానుప్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైస్‌మిల్ డ్రైవర్స్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను, రైల్వేస్టేషన్ గేట్ వద్ద రైల్వే అటో యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి భాస్కర్‌రావు అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనేత సిద్దార్థ,సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబు, శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షులు వెంకన్నగౌడ్, పట్టెం శ్రీనివాస్, అంజయ్య, కరీం, బిక్షంగౌడ్, ఎండి షోయబ్, లక్ష్మినారాయణ, సైదులుయాదవ్, మాజీద్, దినేష్, శ్రావన్‌రెడ్డి, ధీరావత్ రవినాయక్, నాగభూషణం, జానకిరెడ్డి, కోడిరెక్క మట్టయ్య, సాధినేని శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దు

## బిసి సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు

నూతనకల్,1మే,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీనుండి వచ్చే నాయకులను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు కారింగుల రాజు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు శ్రమిస్తూ , బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ నాయకులు మమ్మల్ని ఎంతో ఇబ్బందులకు గురి చేసినా భరించామని ,కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు.ఎవరైతే ఇబ్బందులు పెట్టారో ఆ నాయకులనే మళ్లి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని,అలా జరిగితే కాంగ్రెస్ పార్టీలోనుండి ముఖ్య నాయకులు వేరే పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని పార్టీ



పెద్దలు,అధిష్టానం అది గమనించాలని విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ కార్యకర్తలను మాత్రమే పార్టీలోకి తీసుకోవచ్చని,కానీ ముఖ్య నాయకులను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పల పాపయ్య ముదిరాజ్, సంఘం అధ్యక్షుడు బొడ్డు సైదులు, నాయకులు ఖాస శంకర్ ,అనంతల మధు, రఘు,మల్లేష్, సుదాకర్,రవీందర్, పాపయ్య,సురేష్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే దినోత్సవం

ఆత్మకూర్(ఎస్)1మే,ప్రభాతవార్త:



ఆత్మకూరు మండల పరిధిలోని నసింపేట గ్రామంలో తాపీ పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రమేష్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది తమ ప్రాణాలు త్యాగం చేసి మనకు మేడేను అందించారని, కార్మిక వరగనం కోసం పోరాటం చేసిన అమరవీరులందరికీ జోహారు తెలియజేశారు.ప్రపంచమంతా కొనియాడుతున్న ఈ ఉధ్యమాన్ని ప్రతి కార్మికుడు తన సొంత ఇంటి పండగలా ఈ మేడేను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాపి పనివాళ్ల సంఘం గ్రామ ఉపాధ్యక్షులు బొడ్డు అయోధ్య, పోలె పరుశురాములు, ములకలపల్లి శ్రీను, మడిపెద్ది యాకయ్య, షేక్ అబ్బాస్ అలీ, సాకాని ఉప్పలయ్య, గుడ్ల పరుశురాములు, సాకాని వెంకన్న, నెల్లుట్ల ఎల్లయ్య, చారగుండ్ల శ్రీకాంత్, పగడాల పరమేష్,పగడాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు తగిన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

నూతనకల్,1మే,ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికలు ఈ నెల 13న జరుగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తగిన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు.బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో సెక్టార్ ఆఫీసర్స్ , పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి,ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లందరికీ మంచినీరు,నీడ సౌకర్యం కల్పించడంతోపాటు ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ జరిగేవిదంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపిడివో సునీత ,సెక్టార్ ఆఫీసర్స్ పుల్లయ్య, మురళి బాబు,స్రవంతి, గణేష్,డిటి శ్రీధర్ నాయక్, పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణి

ఆత్మకూర్(ఎస్)1మే,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం బుధవారం వేసవికాలం సందర్భంగా గ్రామస్తులకు మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ,మేడి లింగయ్య, మేడి శ్రీను, జలగం సైదులు, శివ శంకర్, పూర్ణ, రమేష్,అనూష, చరణ్,శివాజి, నేతాజి, రామ్ చరణ్, పద్మ,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మే డే వారోత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరు రాజన్న, సిపిఐ మండల కార్యదర్శి సిగుళ్ల లింగం, దయ్యాల సిద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీసీ మండల కార్యదర్శి మూల పోచయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆటో ట్రాన్స్‌ఫర్ట్ కార్మికుకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని, అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు సిసిఎఫ్ డబ్బులను వెంటనే చెల్లించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాషమైన రవి, అందమల్లేష్, కొయ్య యాదగిరి, పుట్ట గణేష్, గొల్లూరు రాములు, మూల హరినాథ్, బాబుపేట వెంకటయ్య, ఒగ్గు కనకయ్య, రచ్చ నర్సింహులు, జాల ప్రభాకర్, చెడదీపి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ ఆలేరు ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపురం, చొక్ల తండా, ఇబ్రహీంపూర్, దయ్యం బండ తండా, కొండాపూర్, నాగాయపల్లి, ఇంద్రనగర్ గ్రామాల్లో ఘర్ ఘర్ బీజేపీ సంపర్కు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, ప్రధాన కార్యదర్శి ఏడుముల ఆంజనేయులు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావణి, మండల ఉపాధ్యక్షులు కనకయ్య, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, లాలూ నాయక్, మేకల గణేష్, నీలం మధు, అనిల్, వేముల మైసయ్య, నర్సింలు, శోభన్ బాబు, జహంగీర్, రామ్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతు కుటుంబానికి మదర్ డైరీ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో పాడి రైతు మామిడి పెంటయ్య మరణించగా కుటుంబానికి నార్మల్ మదర్ డైరీ ద్వారా ఆర్థిక సహాయం రూ.5వేలు రాజాపేట సొసైటీ ద్వారా చైర్మన్ గాండ్ల నర్సింగారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మేక రవి, మేక మల్లేశం, చీగుళ్ల సిద్ధులు, సందెల భాస్కర్, పూస రాజు, దార్ల రాజు, అభయ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## లింగయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

పెన్‌పహాడ్,1మే,ప్రభాతవార్త:



ఐతబోయిన లింగయ్య మృతి కుటుంబానికి తీరని లోటని మాజి మంత్రి స్థానిక శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన 10టివి రిపోర్టర్ , టిటబ్ల్యు జెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు తండ్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,దశదిన కర్మకు హాజరై లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.సంతాపం తెలిపినవారిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్, టిడబ్ల్యుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి జానయన, రాపర్తి మహేష్, ధనియాకుల సత్యనారాయణ, కుటుంబ సభ్యులు ,తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సంకినేని

పెన్‌పహాడ్,1మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బత్తిని రామయ్య కుమారుడు బత్తిని ఖుషి అర్చనల వివాహానికి బుధవారం హాజరై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జుట్టుకొండ సత్య నారాయణ ,కర్నాటి కిషన్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మధు, గ్రామశాఖ అధ్యక్షులు బొల్లం అరవింద్, మామిడి శ్రీనివాస్, మామిడి సోమయ్య, మామిడి కృష్ణయ్య, మామిడి శ్రీనివాస్,అశ్వధ్ధామ,శోభారెడ్డి, సంధ్య, సతీష్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కెఎన్ఎం విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయిలో కమిషనర్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ నిర్వహించిన జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు 2023-24 చరిత్ర విభాగంలో మిర్యాలగూడకు చెందిన కెఎన్ఎం కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ బిక్షమయ్య తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పరిశోధనాత్మకమైన జిజ్ఞా సనునిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన 16 రకాల సబ్జెక్టుల్లో పోటీ నిర్వహించగా చరిత్ర విభాగంలోనాగార్జునసాగర్ వద్ద బౌద్ద స్థలాలు అనే అంశంపై మొదటి బహుమతి గెలుపొందినట్లు పేర్కొన్నారు. బహుమతితో పాటు రూ.30వేల నగదుబహుమతిని అందజేసినట్లు తెలిపారు. సంస్కృతి,రాజ్ భవన్ కమ్యూనిటిహాల్ హైద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో బహుమతులను ప్రిన్సిపల్‌సక్రటరీ ఉన్నత విద్యాశాఖ, కళాశాల విద్య కమిషనర్ బి.వెంకటేశం చేతుల మీదుగా ప్రధానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్‌డైరెక్టర్ శ్రీరాజేందర్‌సింగ్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ అఫీసర్ బాల భాస్కర్, స్టేట్ రూపా ప్రాజెక్ట్ కో-అర్డినేటర్‌చంద్రశేఖర్, కో-అర్డినేటర్ డాక్టర్ జి.నరేష్, చరిత్ర ఉపన్యాసకులు నర్సింగ్ కోటయ్య, విద్యార్థులు హన్,అర్.సంతోష్, జె.స్వాతి, ఎస్‌కె రిజ్వానా, కె.సంధ్యకె.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సీపీఎం సిఐటియు ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని కొండాపూర్ ములకలపల్లి మాదాపూర్ దత్తాయపల్లి, తుర్కపల్లి మండల కేంద్రంలో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. తుర్కపల్లి మండల కేంద్రంలో పార్టీ జెండాను సీపీఎం సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, ఆటో యూనియన్ సిఐటియు జెండాను పల్లె వెంకటేశం, పెయింటర్ యూనియన్ జెండాను మేడిపల్లి రాజు, కొండాపురంలో సీపీఎం జెండాను తూటి వెంకటేశం, ములకలపల్లిలో సీపీఎం జెండాను గుండెబోయిన వెంకటేశం, మాదాపురంలో సీపీఎం జెండాను కడియాల నాగులు, సిఐటియు జెండాను దేవరకొండ రాజు, దత్తాయపల్లిలో సీపీఎం జెండా దార్ల దుర్గయ్య ఆవిష్కరించారు. ఈ




కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గడ్డమీది నరసింహ, సిల్వర్ వెంటయ్య, దొనకొండ రాజు, కోట నాగరాజు, ఎర్ర రాములమ్మ, ఊట్కూరి సంతోష్ గౌడ్, కొమ్ము ఎల్లేష్, గొలుసుల రాములు, పాముల మల్లేష్, బోయిని సత్తయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా మే డే ఉత్సవాలు

**మోటకొండూరు ప్రభాతవార్త:**

మోటకొండూరు మండల వ్యాప్తంగా ఘనంగా మే డే ఉత్సవాలను నిర్వహించారులో అందులో భాగంగా మండల కేంద్రంలో ఏఐటియుసి, సిఐటిఐయు, ఐఎన్టియుసిల కార్మికుల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి హాజరై ఏఐటీయుసీ, ఐఎన్టీయు, సిపిఐ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య, సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, బీరకాయల మధు, గట్టి కొప్పుల శ్రీధర్, జీవికలపల్లి పాండు, గణేష్, బీరకాయల మల్లేష్, ఏఐటీయూసీ మార్బులు, ట్రైల్స్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు బోళ్ల వెంకటేష్, అశోక్, పెయింటర్ అధ్యక్షులు కార్యదర్శి గిరబోయిన శ్రీశైలం, కొల్లూరు ప్రభాకర్, ఆటో యూనియన్



అధ్యక్షులు కార్యదర్శులు బోళ్ల నర్సింహ, కుమార్, నర్సింహ, లోడ మల్లేష్, తాపీ మేస్త్రి అధ్యక్షులు కార్యదర్శులు వంగపల్లి సాయిలు, బీరకాయ నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, నల్ల రాములు, బీరకాయ ఈశ్వరమ్మ, కర్ర సిద్దులు, రేగు యాదయ్య, సిద్దుల కుమారస్వామి, వివిధ యూనియన్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎగిరిన ఎర్ర జెండా

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

మేడే పురస్కరించుకొని పోచంపల్లి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన కార్మికులు, కర్షకులు సీపీఎం, సిఐటియు జెండా ఆవిష్కరణలు గ్రామ గ్రామాన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అని ప్రపంచ కార్మికులు ఏకమై అధిక పని గంటల నుండి విముక్తి కోసం పోరాటం చేసి కార్మికుల హక్కులను సాధించుకున్న రోజు మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ,



మండల కార్యదర్శి సభ్యులు ప్రసాదం విష్ణు, కోట రామచంద్రారెడ్డి, పట్టణ నాయకులు జగన్, లక్ష్మయ్య, అనిల్ రెడ్డి, యాదగిరి, కృష్ణ, క్రాంతి, సత్తయ్య, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

**ఆలేరు ప్రభాతవార్త:**



వేసవి క్రీడా శిబిరం ప్రారంభోత్సవాలు వేడుకలు పురస్కరించుకొని బుధవారం ఆలేరు మండల కేంద్రం గొలనుకొండ గ్రామంలో క్రీడా మైదానంలో వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇస్తున్న క్రీడా శిబిరం బాధ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్యతో పాటు 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల నాగయ్య మాట్లాడుతూ.. ఈ శిబిరం మే 1 నుండి మే 31 వరకు నిర్వహించబడునని, ప్రతిరోజు ఉదయం, సాయంకాలం నిర్వహించబడునని, ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు జిల్లా యువజన క్రీడా శాఖ పక్షాన ప్రశంస పత్రాలు అందజేయబడునని తెలిపారు.

## పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి పోచంపల్లి పీఎస్ పరిధి పోచంపల్లి పట్టణంలో బుధవారం ఏసీపీ చౌటుప్పల్, సీఐ చౌటుప్పల్ రూరల్, భాస్కర్ రెడ్డి ఎస్ఐపీ, సీఐఎస్ఎఫ్ టీం, ఏఆర్ సిబ్బంది, పీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్/ఏరియా డామినేషన్ నిర్వహించి, ప్రజలతో సంభాషించారు. హాని కలిగించే సమస్యలు, స్థానిక ఇబ్బందుల గురించి చర్చించారు.

## యాదగిరిగుట్టలో భారత జనతా పార్టీ ఇంటింటి ప్రచారం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

భారత జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణంలో రెండో విడత ప్రచారంలో భాగంగా బుధవారం గుండ్లపల్లి దుర్గమ్మ గుడి నుండి యాదగిరిపల్లి వరకు మెయిన్ రోడ్‌లో సుమారు 150 మంది కార్యకర్తలు భారీ ఎత్తున్న ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రధానమంత్రి అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, బోడ రాధ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్లా భాను, కార్యదర్శులు జంపాల శ్రీను, దొమ్మట ప్రభాకర్, నల్లవాసు దేవరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రంగా రేఖ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త

## మూడోసారి మోదీని ప్రధాని చేయాలి, భువనగిరి బూర నర్సయ్యని గెలిపియ్యాలి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



ఆత్మకూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాశీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం మొరిపిరాల గ్రామంలో ఉపాధి కూలీలను బీజేపీకి ఓటేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాని చేయాలని, భువనగిరి పార్లమెంట్‌లో బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించి అనేక సంక్షేమ పథకాలను భువనగిరి పార్లమెంట్ ప్రజలకు దక్కే విధంగా కృషి చేస్తారని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ చారి, బూత్ అధ్యక్షులు ముప్పిడి ప్రవీణ్, యన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 138వ మేడే ఎర్రజెండా ఔన్నత్యాన్ని ఎత్తి పడుదాం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

పోచంపల్లి పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించుకున్న మేడే జెండాను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ చేతుల మీదుగా ఎగురవేశారు. ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ.. అమెరికా చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికుల తిరుగుబాటు 12 గంటల పని రద్దు చేసి ఎనిమిది గంటల పని దినం సాధించుకోవడం కోసం సమ్మెచేస్తున్న కార్మికులపై యాజమాన్యం విచక్షణ రహితంగా కాల్పులు జరిపి క్రూరంగా అనేకమంది కార్మికులని హత్యగావించింది. కార్మికుల పోరుతున్న రక్తంలో నుంచి పుట్టిన ఎర్రజెండానే నేడు మే డే 138వ జెండాగా మేడే స్ఫూర్తితో కార్మికులు అందించిన త్యాగాల ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న గొప్ప చరిత్ర కలిగిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ నాయకులు పి.సూరిబాబు, రంజిత్, మనోహర్, ప్రతాప్ సింగ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఐల నరేష్ చారి వారి గ్రామస్తులతో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. సరబోజు లత, చేపూరి సిద్దు, గడసంత నరేష్, గద్దం లలిత, బానోతు బాలరాజు, బానోతు రాజు నాయక్, కట్కోజు ఉపేందర్ చారి, ఐల శ్రీనివాస్ చారి, నర్సింగోజు సుశీల్ చారి, కట్కోజు నవ్య, ఐల కవిత, ఐల అవినాష్ చారి, కట్కోజు లక్ష్మణ్ చారి, ఐల అరవింద్ చారి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సీనియర్ నాయకులు కూరం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంక్షేమమే సిపిఎం ధ్యేయం

### - జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే

*హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త*



కార్మికుల సంక్షేమమే సిపిఎం ధ్యేయ మని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం అనుబంధ సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌పట్టణంలో పాత బస్టాండ్ నుంచి ఇందిరాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాలలో కమ్యూనిజం ఉందని కమ్యూనిజం అంటే నిజం అని అన్నారు. కార్మికులు 12 గంటల నిర్భంధ పని విధానం రద్దు కావాలని సాగిన పోరాటంలో 138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటం ఫలితంగా ఆ పోరాటంలో రక్తంతో తడిచిన గుడ్డలనే ఎర్ర జెండాలుగా మార్చుకొని 8 గంటల పనిని సాధించుకున్నామన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల తరుపున పోరాడే కమ్యూనిస్టులకు అండగా ఉండాలన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో దేశంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, మోదీ, అమిత్ షా ఒక ఇంజన్, ఆర్ఎస్ఎస్ మరో ఇంజన్, అదాని, అంబానీలమూడో ఇంజన్ అని దుయ్యబట్టారు. మోడీ పేదలను దోచి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని గద్దె దించేందుకు సెక్యులర్ భావాలు గల పార్టీలు ఏర్పాటు చేసిన ఇండియా కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు శీలం శ్రీను, సహాయ కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రజా సంఘాల నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, ఇందిరాల త్రివేణి, తుమ్మకొమ్మ యోనా, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, పాశం వెంకటనారాయణ, పొనుగుపాటి కృష్ణారావు, నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల లక్ష్మి, లింగమ్మ, తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరరావు, శీలం సాంబయ్య, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, పినకాపు వెంకటరెడ్డి, ఎల్లంశెట్టి వీరస్వామి, మీసాల వీరబాబు, అబ్రహాం, దుగ్గి అన్నపూర్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు, కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, షేక్ ముస్తఫా, కార్పెంటర్స్ వర్కర్స్ అధ్యక్షులు పెద్దోజు సూర్యనారాయణాచారి, శ్రీమహర్షి వాల్మీకి మెహతార్ సంఘం జిల్లా అధ్యక్షులు విహాల్ రాజు రాకేష్, ఇంటి తిరపయ్య, లాలయ్య, సుల్తానా, రాధా, గోపమ్మ, బచ్చలకూర రవి, సైదుల్యాజేష్, శీలం వీరబాబు, సరిత, రామకృష్ణ, అశోక్‌రాజు, అంజయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్‌గౌడ్, శ్రీకాంత్,ములకలపల్లి పద్మ, వేముల నాగమ్మ తదితరులుపాల్గొన్నారు.

# కమ్యూనిజం అజేయం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త*



కమ్యూనిజ ం అజేయమైందని, దోపిడి ఉన్నంతకాలం కమ్యూనిజం కొనసాగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మేడేవేడుకల్లో భాగంగా సిపిఐ కార్యాలయంలో జెండాను గన్నా చంద్రశేఖర్, అలాగే ఏఐటియుసి జెండాను కల్వకొలను ప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గన ్న చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీనే అన్నారు. నేడు దేశంలో కార్పోరేట్ శక్తులు పేద ప్రజల శ్రమను పరోక్షంగా దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ బడా భూస్వాములఅవినీతిని అరికట్టాలంటే వారికి అండగా ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల 3వ తేదీనహుజూర్‌నగర్‌లో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల సిపిఐ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు. సిపిఐ పార్టీ బలపరిచిన ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిగెలుపు కోసం ఏర్పాటు చేస్తున్న సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార య్రక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబా ల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, కందుల వెంకటేశ్వర్లు, జక్కుల శ్రీనివాస్, యల్లావుల ఉమ, ఇందిరాల వెంకటేశ్వర్లు, సుందరి పద్మ, సిపిఐ పార్టీతోపాటు అనుబంధ సంఘాలైన ఏఐటియుసి, ప్రజానాట్యమండలి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి

*మేళ్లచెరువు మే 1 ప్రభాతవార్త*






మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన మేడే ఉత్సవాల కార్మిక సభలో సిఐటియు జిల్లా సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల యజమానులు కార్మికుల కుటుంబాల పట్ల శ్రద్ధ చూపాలని, కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. కార్మిక కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకంలో ఉచిత గృహాలు నిర్మాణం చేయించాలని, విద్య, వైద్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, జీవనోపాధి మెరుగుపడే విధంగా కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు అనా ్యయం చేస్తుందని, కార్మిక వ్యతిరేక విధానాలు పాటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని కార్పోరేట్ శక్తులు నడిపిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత ్వ తప్పుడు విధానాల వల్ల కార్మిక కుటుంబాలు, రైతు కుటుంబాలు అనేక ఇబ ్బందుల పాలవుతున్నారని ఆందోళన వ ్యక్తచేశారు. కార్మికులంతా ఐకమత్యంగా, పట్టుదలగా కృషి చేసి బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని సిమెంట్ పరిశ్రమలలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ర్యాలీ నిర్వహించి పతాకావిష్కరణ, సభలు, వివి ధ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో వెంకటరెడ్డి, ఆదినారాయణ, గుండు సైదులు, నాగేశ్వరరావు, బాలు, నర్సింహారావు, కిరణ్, ఉప్పలమ్మ,ప్రకా శం, శ్రీను, లక్ష్మయ్య, ఎల్.ఎస్.రావు, అంకారావు, శౌరి, వెంకటేశ్వరరెడ్డితోపాటు అన్ని సిమెంట్ పరిశ్రమల కార్మిక సంఘాలు, ఆటో సంఘాలు, వ్యవసాయ కార్మి క సంఘాలు, హమాలీ సంఘాలు, సుతారీ పనివారల సంఘాలు, ఇంకా వివిధసంఘాల నాయకులు, సంఘాల సభ్యులు, పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి అనుబంధ ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మేడే కార య్రక్రమం హుజూర్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ పాత బస్టాండ్‌లో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. కార్మిక కర్షక వ్యతిరేక బిజెపిని ఓటు హక్కుతో ఓడించి కార్మికుల హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికారు ్జన్, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు గురవయ్య, కరుణ ాకర్‌రెడ్డి, రాము, రామరాజు, ముక్కంటి, మల్లయ్య, చప్పిడి సావి్ర తి, జాన్‌సైదా, జానయ ్య వెంకటేశర్లు, లక్ష్మయ్య, వీరబాబు, క్రాంతి, కందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.టిఆర్ఎస్ కెవి ఆధ్వ ర్యంలో..బిఆర్ఎస్ పార్టీ అనుబంధ టిఆర్ఎస్ కెవి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటో డ్రైవర్స్, మినీ ట్రాన్స్‌పోర్ట్, రైస్ మిల్లుడ్రైవర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక యూనియన్‌ల ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున జెండాలు చేతబూని కార్మిక దినోత్సవం జరిపారు. ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ కెవి నియోజకవర్గ అధ్యక్షులు ఉపేందర్, మాజీ వైస్ చైర్మన్ జనాగేశ్వరరావు, నర్సింహారావు, అమర్, యూనియన్ నాయకులు మల్లయ్య, ములకలపల్లి రాంబాబు, ఇబ్రహీం, వెంకటేష్, నర్సింహ, నాగరాజు, నాగేందర్, వీంయ ్య, గౌస్, నగేష్, శ్రీను పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడం కోసమే చలివేంద్రాలు ఏర్పాటు

*నేరేడుచర్లటౌన్ మే 1 ప్రభాతవార్త*



ప్రస్తుత వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసమే వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. బుధవారం నేరేడుచర్లలో వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల, ప్రయాణీకుల, చిరువ్యాపారుల దాహార్తిని తీర్చడం కోసం వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, రీజనల్ చైర్మన్ వీరవల్లి పద్మావతి, జిల్లా అధికారి బొగ్గారపు లావణ్య, జోన్ చైర మ్నల్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి నరి ్సంహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరకు కవిత, కోశాధి కారి గరిణె జ్యోతి, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఊట్కూరు నటరాజ్, గుండా సత్యనారాయణ, తడకమళ్ల పరమేశం, ఉప్పలపుల్లయ్య, గరిణె వాసు, సిపిఐ నాయకులు ధూళిపాల ధనుంజయనాయుడు, కత్తి శ్రీనివాసరెడ్డి, గోవింద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కలరాస్తున్న మోడీ

మాడ్గులపల్లి ప్రభాతవార్త:
దేశంలో ఉపాధి రంగాలను నిర్వీర్యం చేసి దేశసంపదను బాడా బాబులకు దోచిపెట్టి కార్మిక వ్యతిరేక విధానాలను అవాలంబిస్తున్న మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కార్‌ను గద్దెదించేదుకు కార్మికులు మేడే స్ఫూర్తితో ముందుకుసాగాలని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ పరిధిలోని విశాఖ ఫ్యాక్టరీలో ఐఎన్‌టియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మే డే) వేడుకలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌లతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు, కార్మిక సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ


కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, కొండేటి మల్లయ్య, తమ్మడబోయిన అర్జున్, మార్త చంద్రారెడ్డి, దామిడి గోపాలకృష్ణ రెడ్డి, బట్టు మాధవరెడ్డి, మునగాల రామచంద్రారెడ్డి, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెండా ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఎండి.సమీర్, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

భువనగిరి ప్రభాతవార్త:




బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో చోల్లేరు గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపీ డాక్టర్ ఐల నరేష్ చారి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీజేపీ పార్టీలో చేరారు. చేరిన వారిలో సరబోజు లత, చేపూరి సిద్దు, గడసంత నరేష్, గడ్డం లలిత, బానోతు బాలరాజు, బానోతు రాజు నాయక్, కట్కోజు ఉపేందర్ చారి, ఐల శ్రీనివాస్ చారి, నర్సింగోజు సుశీల్ చారి, కట్కోజు నవ్య, ఐల కవిత, ఐల అవినాష్ చారి, కట్కోజు లక్ష్మణ్ చారి, ఐల అరవింద్ చారి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సీనియర్ నాయకులు కూరం పరమేషన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు

గుండాల ప్రభాతవార్త:
మే డే స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ సర్కారును గద్దించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండల పరిధిలోని నూనెగూడెం, గుండాల, రామారం, సీతారాంపురం, పెద్ద పడిశాల, మరిపడిగ, మాసానిపల్లి బండ కొత్తపల్లి, వస్తాకొండూరుతో పాటు పలు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఎం, సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, ఎం.బాలయ్య, పెదరామయ్య, రాంరెడ్డి, మల్లయ్య, సోమిరెడ్డి, మొగులయ్య, మచ్చ కొండల్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తిని కాపాడుకోవాలి

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



వందలాది ఏళ్లుగా ప్రపంచ శ్రామిక ప్రజలు చిందించిన నెత్తుటి త్యాగాల గుర్తుగా అరుణపతకం రేపరేపలతో మేడే వచ్చిందని నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మే డే సందర్భంగా బుధవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామ పంచాయతీ పరిధిలోని విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు యువనేత నల్లమోతు సిద్దార్థ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, జెర్రిపోతుల రాములు గౌడ్, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్ట పద్మ, కృష్ణయ్య, విశాఖ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికలు

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ బుజుల పురానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పసునూరి యాదయ్య గౌడ సంఘం అధ్యక్షులు తీగల శ్రీధర్ మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం డైరెక్టర్ పసునూరి యాదమ్మ, దూదిమెట్ల తిరుపతిరెడ్డి, చిప్పలపల్లి కృష్ణ తదితరులు బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఘనంగా 138వ మేడే వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూర్ మండలంలోని పాలడుగు, రాగిబావి, దత్తప్పగూడెం, గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 138వ మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, మామిడి కృష్ణ, శాఖ కార్యదర్శులు, పిట్టల చంద్రయ్య, ఎన్నం వెంకట్ రెడ్డి, మామిడి పద్మ, గానగాని అండాలు తదితరులు పాల్గొన్నారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కొండమల్లేపల్లి, మే 1 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మికులు ఐఎన్‌టీయుసీ జెండా ఎగురవేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా కార్యదర్శి సైదాచారి, కొత్తపాక మురళీకృష్ణ, దూదిమెట్ల యాదగిరి, ఆల్ మోటార్ ఫీల్డ్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, శేఖర్, మగ్బుల్, జితేందర్, తిరుపతయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఎస్ విద్యార్థులను అభినందించిన ఎంపీపీ



కొండమల్లేపల్లి, మే 1 ప్రభాతవార్త:
పది ఫలితాలలో 10జీపీఏ సాధించిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను బుధవారం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అభినందించి సన్మానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని జీవితంలో స్థిరపడి సమాజ సేవ కొరకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఊరే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కొండమల్లేపల్లి, మే 1 ప్రభాతవార్త:
కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి సమక్షంలో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో రావుల గోవర్ధన్, కూర లక్ష్మయ్య, వను గల రవి, గాదగోని రమేష్, కూర రాజు, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, ఎంపీటీసీ రాణిరాజునాయక్, కూర సాలయ్య, నేనావత్ శ్రీను, యాదగిరి, దేవేందర్,రాజేష్ పాల్గొన్నారు.



# మార్పు కోసం చూసిన ప్రజలకు నిరాశే మిగిలింది

### తెలంగాణ అంటే బిఆర్ఎస్...బిఆర్ఎస్ అంటే తెలంగాణ

*నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యాంటీలను అమలు చేసి తమ కష్టాలను తీరుస్తామని హామీలు ఇస్తే చూద్దామని ఒటు వేసిన ప్రజలకు నిరాశే మిగిలిందని, ఇక మీదట ఎవరూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరితమైన మాటలను నమ్మబోరని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయినుండి తెలుసుకుని వాటికి సరైన పరిష్కారాలను అందిస్తూ ఇంతవరకు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నేతృత్వంలో సుపరిపాలన అందించింది కానీ కాంగ్రెస్ పార్టీ చెప్పిన కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోయారు , ఇక మీదట వారి పాచికలు పారవని ఆయన అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అటు రైతులను, ఇటు వృధ్ధులను, మహిళలను సమాజంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశవాద ప్రభుత్వం అని గెలిచిన తరువాత ప్రజలను పట్టించుకోవడంలేదని ఆయన



అన్నారు. పార్టీలు మారిన కొందరు స్వార్ధపూరిత నేతల వల్ల పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదని, కేవలం ప్రజల కోసమే పని చేస్తున్న బిఆర్ఎస్ ఇటువంటి నాయకులను పట్టించుకోదని వారిది కేవలం అవకాశవాదమని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి పక్కదోవ పట్టించడానికే ఫోన్ ట్యాపింగ్, ఫేక్ వీడియోలు, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అంశాలను తెరపైకి తెచ్చారని, నిరుపయోగమైన సాకులను చూపిస్తూ రైతుల రుణమాఫి ఆగస్టులో అమలు చేస్తామని దాటేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను దగ్గరుండి చూసిన భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామా మల్లేష్ వారికోసం పోరాటం చేస్తారని, కేసీఆర్ అడుగుజాడల్లో ప్రజాసేవకే ప్రాధాన్యతనిస్తారని , ఆయనను గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అందుకు నిదర్శనమే ఎక్కడ కేసీఆర్ వెళ్ళినా బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతుల కష్టాలను తీర్చే మహానేత కేసీఆర్ అనే నమ్మకం వారిలో కలిగిందని ఇది ఎక్కడ కేసీఆర్ పర్యటించినా వారే స్వయంగా చెబుతున్నారని ఆయన అన్నారు. బిఆర్శ్రీస్ పార్టీ గెలుపుకు ఇదే నిదర్శనమని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వస్తేనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ప్రతి ఎన్నికల్లో ఒక్కొక్కసారి ఎదుటి వారి మాటలు విని కొంత దారి తప్పడం సహజమేనని అదే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జరిగింది కానీ ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో " తెలంగాణ అంటే బిఆర్ఎస్...బిఆర్ఎస్ అంటే తెలంగాణ" అని ప్రజలు తప్పక నిరూపిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విష్ణుమూర్తి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన రఘువీర్‌రెడ్డి

*హాలియా, మే 01, ప్రభాతవార్త:*

అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పంగ మల్లిఖార్జున్ అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పంగ మల్లిఖార్జున్ ఎంతో కృషి చేశాడని అయన సేవలు మరువలేనివని, దురదృష్టవశాత్తు మల్లిఖార్జున్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అయన కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. అయన వెంట డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు కొండేటి మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి, పోశం వెంకట్‌రెడ్డి, అలుగుల రమణారెడ్డి, కోట నాగిరెడ్డి, పల్లె శ్రీనివాసరెడ్డి, సజ్జల రఘుపతిరెడ్డి, సపావత్ పాండునాయక్, మల్‌రెడ్డి



భానుచందర్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు బూడిద గోవింద్, బత్తుల తిరుపతి, చింతకాయల శ్రీను, తోడిందల రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

**- పార్థివదేహానికి బీజేపీ నాయకులు నివాళులు**

అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ మల్లిఖార్జున్ అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట యాదవ సంఘం నాయకులు నల్లమెట్టి భాస్కర్, కుంటిగొర్ల రాజశేఖర్, పట్నం నాగరాజు, మన్నెం శంకర్, నామ రాంబాబు తదితరులు ఉన్నారు.

## చామల గెలుపుకై కాంగ్రేస్ నాయకుల ప్రచారం

*రామన్నపేట, మే1 ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంటు కాంగ్రేస్ అభ్యర్దిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుదవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా పట్టన కాంగ్రేస్ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, మాజీ సర్పంచి గోదాసు శిరీషపృధ్వీరాజ్‌లు మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎం.పి అభ్యర్ది కిరణ్‌కుమార్‌రెడ్డిలు ఇటీవల ప్రచారంలో మాట్లాడుతూ రామన్నపేటను తిరిగి నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తామని, దీంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ది చేసుకోవచ్చని చెప్పినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి ఎం.డి రేహాన్, సి.పి.ఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, జినుకల ప్రభాకర్, మహ్మద్ నాసర్, జెల్లా వెంకటేష్, మహ్మద్ అక్రం, కేశవదాస్ వెంకటేష్. ఆముద లక్ష్మణ్, మహ్మద్ బషీరుద్దొల, మహబూబ్‌అలీ, కోట సుధాకర్, మహ్మద్ రిజ్వాన్, బట్టె సంతోష్‌కుమార్, ఎం.డి జాని, బొడ్డు శంకరయ్య పాల్గొన్నారు.

## కార్మికులకు అండ ఎర్రజెండా -సీపీఐ

*అనంతగిరి, ప్రభాతవార్త :*



కార్మికులకు అండ ఎర్రజెండా అని అనంతగిరి సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రంతో పాటు మండలంలోని శాంతినగర్ గ్రామంలో మేడే సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టుల ద్వారానే అవుతాయని ప్రజా సమస్యల పరిష్కారంకు పోరాటాల ద్వారా పరిష్కరం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు కదలి రావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో.ఆప్షన్ సభ్యుడు లాల్‌సాహెబ్, గ్రామ కార్యదర్శి నాగభద్రం, మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు రవి, డేగ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం

*చిట్యాల రూరల్, మే 1, ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బిజెపి నాయకులు బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడి పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ మెనిఫెస్టో ప్రతులను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన

*చిలుకూరు, మే 1 ప్రభాతవార్త :*



మండలకేంద్రమైన చిలుకూరులో బుధవారం పోలింగ్ కేంద్రాలను సూర్యాపేట జిల్లా పంచాయితీ అధికారి సురేష్ మోహన్ పరిశీలించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాట్ చేస్తున్న పోలింగ్ కేద్రాలు 111, 112, 113, 114, 115, 116 లను పరిశీలించారు. ఈ సందర్భంగా టాయిలెట్స్, నీటి నిర్వహణ విద్యూత్ సౌకర్యం వసతులను ఓటర్లకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గిరిబాబు, పంచాయితీ సెక్రెటరి శంరోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోసం కృషి చేయాలి

### ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**బీబీనగర్, మే 1 ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొండమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సింగిల్‌విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బండమీది జంగయ్య, నాయకుల వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, మొలగరం పాండు, సుంకరి శ్రీనురెడ్డి, నాగేంద్రబాబు, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, మంద భాస్కర్, దుర్గ ప్రసాద్, విక్రమ్, కృష్ణ, వేణు, గణేష్, శివ, భరత్‌చారి, నిఖిల్, శ్రీకాంత్, ప్రకాష్‌లతో పాటు 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంజాల ఆంజనేయులు, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల రామాంజనేయులు, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దండెం ప్రభాకర్, గడ్డం బాల్‌రెడ్డి, తోట మహేస్, శ్రీధర్, అఫ్రోజ్, చంద్రగాని కొండల్, బండమీది శ్రీరాం, బాషబోయిన రమేష్, సురేష్, బక్కయ్య, అరిగె వెంకటేశం, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బీరప్ప తదితరులున్నారు.

# హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలి

## నియమించిన బృందాలు నిబద్ధతతో పనిచేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంట్రావు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరిలో హోం ఓటింగ్ నిర్వహణ బృందాలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, అదరపు ఎస్పీ ఎం. నాగేశ్వరరావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సూచనల మేరకు 85 సంవత్సరాల వయసు పైబడిన వారికి జిల్లాలో అన్ని సెగ్మెంట్లలో హోం ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 717 మంది దకఖాస్తులు చేసుకున్నారని, 27 రూట్లు ఏర్పాటు చేశామని అలాగే ర్వూవారిగా 20 బృందాలు ఈ నెల తేదీ. 3.5.2024, 4,5,2024న హోం ఓటింగ్ చేపడతారని తెలిపారు. అట్టి ఓటింగ్‌లో వివిధ కారణాలతో పాల్గొనక పోతే తదుపరి రెండో సారి ది. 8.5.2024న చేపట్టడం జరుగుతుందని తెలపారు. నియమించిన బృందాలకు వాహన సదుపాయం కల్పించడం జరుగుతుందని అలాగే హోం ఓటింగ్ సమయంలో సమన్వయం, నిబద్ధతతో బృందాలు వ్యవహరించాలని సూచించారు. మే మాసంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నందున బృందాలకు గొడుగులు సమకూర్చానున్నట్లు తెలిపారు. ఆ ప్రాంత ప్రజాప్రతినిధిలకు హోం ఓటింగ్ వివరాలు తెలపాలని కలెక్టర్ సూచించారు. సెక్టార్ అధికారులు విధులు నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికలలో నియమించిన బృందాలు, ఉద్యోగులు అలాగే అధికారులు సమిష్టి కృషితో పనిచేయడం వలన జిల్లాకు అవార్డు రావడం జరిగిందని అలాగే పది పరీక్షల ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా 6వ స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. తదుపరి అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ హోం ఓటింగ్‌కి పోలీస్ ఎస్కార్డ్ ఏర్పాటు చేస్తామని అలాగే అన్ని సెగ్మెంట్లలో పటిష్ట బందోబస్తు కల్పించనున్నాని తెలిపారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఎఫ్.డి.ఓ రూపెందర్ సింగ్, డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, మాస్టర్ ట్రైనర్లు వి. రమేష్, పి. వెంకటేశ్వర్లు, సి.హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరీషుని సేవలో నేవి ఫ్లాగ్ కమాండర్, స్టేషన్ కమాండర్





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న నేవీ ఫ్లాగ్ కమాండర్ ఇంచీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, రేర్ అడ్మిరల్ స్టేషన్ కమాండర్ కవ్నిష్ సేథ్ బుధవారం యాదాద్రికి చేరుకొని ముందుగా స్వామివారిని దర్శించుకునిని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు స్వామివారి ప్రసాదాలను, స్వామివారి ఫోటోను అందేశారు. అనంతరం వైస్ అడ్మిరల్ రాజేష్ పెండర్కర్ మాట్లాడుతూ.. ఎంతో మహిమాన్వితమైన ఈ క్షేత్రమును దర్శించుకుని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందదమ పూర్వజమ్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం ఆలయ మాడవీదులు, ఆలయ పరిసర ప్రాంతములు తిరిగి చూశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతమ్మ పునర్నిర్మాణ వివరములు ఆలయ కార్య



నిర్వాహణాధికారి భాస్కరరావు నేవి అధికారులకు వివరించారు. నేవి అధికారులు ఆలయ నిర్వహన తీరు పట్ల ఈవో భాస్కర్‌రావును, ఆలయ అధికారులను అభినందించారు.

# ఈవీఎం యంత్రాల పని తీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** ఈవీఎం యంత్రాలపై పోలింగ్ సిబ్బంది స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. బుధవారం ఆయన రాయగిరి విద్యాజ్యోతి హై స్కూలులో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహిస్తున్న రెండవ విడుత శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు గాను భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 1336 మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత కింద శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎన్నికల నిర్వహణలో మీ పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఈవీఎం యంత్రాల పనితీరు పూట్ల పూర్తి అవగాహన పొందాలని అన్నారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఏ నిబంధనల ప్రకారం



నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్ పవర్ మానేజ్మెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారి కే.నారాయణ రెడ్డి ఉన్నారు. కాగా జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కు, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్‌కు శిక్షణ, అవగాహన కల్పించారు.

# ఆరుగ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

## ఎన్నికల ప్రచారంలో బీజేపి అభ్యర్థి బూర



**కట్టంగూర్, మే 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ర్యాలీ, ఎన్నికల ప్రచారంలో బూర నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్‌కు మహిళలు, ప్రజలు,రైతులు,యువకులు ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ప్రజలు గెలిపించారని,ఆరుగ్యారంటీల పేరుతో ఆరు మోసాలకు పాల్పడిందని విమర్శించారు. ఆసరా పెన్షన్లు, విద్యార్థినులకు స్కూటీలు, నూతన జంటలకు రూ.లక్ష, తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని విమర్శించారు. రైతు బంధుతోపాటు, రైతు భరోసా ఇస్తామన్నారని హామీ ఇచ్చారని,కానీ కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయిన చందంగా రైతు భరోసాతోపాటు రైతుబంధుకూడా ఇవ్వకుండా నేడు రైతు ఆత్మహత్యలకు కారకులయ్యారని విమర్శించారు. ఐదు సంవత్సరాలకు ఒకమారు ఎన్నికల వస్తాయని,ఒకసారి తప్పుచేస్తే ఐదు సంవత్సరాలు ఇబ్బంది పడుతారన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో అర్థం చేసుకోవాలని సూచించారు. మోదీ ప్రభుత్వం ప్రధానికి పది సంవత్సరాలు పరిపాలించారని, ఈరోజు ప్రపంచంలో ఎక్కడైనా భారతీయుడు వెళ్లి ఇండియన్ అని సగర్వంగా చెబుకునే విధంగా మోదీ మన దేశ పరువు,ప్రతిష్టను నిలబెట్టారని కొనియాడారు. మోదీ అంటే త్రీడి అని, దేశం కోసం,ధర్మం కోసం,అభివృద్ధికి నిదర్శనమన్నారు.ఈసందర్భంగా ప్రధాని మోదీ ప్రవేశ పెడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, ఉచిత రేషన్ బియ్యం,ఉజ్వల పథకం గ్యాస్, కరోనా టీకా, ఉపాధి హామీ పథకం, పీఎం కిసాన్ రూ.6వేలు, రైతులకు ఇచ్చిన ఘనత బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీకి దక్కిందన్నారు.ఢిల్లీలో మోడీ, భువనగిరిలో బూర అనే నినాదంతో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రం ఇచ్చే నిధులను తాము ఇస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చెబుకుంటున్నారని, సొమ్ము ఒకరికి సోకు ఒకరిది అన్న చందంగా బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఉందన్నారు. తాను ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వచ్చానని, రోజుకు లక్ష రూపాయల సంపాదనను వదులుకొని రాజకీయాల్లోకి ప్రజాసేవ కోసమే వచ్చానని, ఆస్తుల కోసం కాదని బూర నర్సయ్యగౌడ్ స్పష్టం చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆస్తుల సంపాదన కోసమే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆరు మోసాలు చేసిన కా ంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాను ఎంపీగా గెలిచాక చేసిన అభివృద్ధికి నిదర్శనమని, ప్రస్తుతం పార్లమెంట్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించారు. తాను ప్రతిపక్షంలో ఉండి మోదీ సహకారంతో అభివృద్ధి చేసానని, ఇప్పుడు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ నుంచి ఎంపీగా అభ్యర్థిగా వొస్తున్న అని, కమలం పువ్వుపై ఓటు వేసి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపిస్తే కేంద్ర సహకారంతో మరిన్ని సంక్షేమ అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర నాయకులు రాబిన్ దేవయ్య, రవినాయక్, నకిరెకంటి మొగులయ్య,మైల నర్సింహ, మండల వెంకన్న, గోలి ప్రభాకర్, కోమటి భాస్కర్, పులకరం శంకర్, గున్నాల నాగరాజు, కారంపూడి సాయికుమార్, ముడుసు బిక్షపతి, సిద్దగోని మల్లిఖార్జున్‌గౌడ్,ఒరుగంటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

